ANDHRA JYOTI, Vijayawada, Regd. No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4313

సంపుటి 8 :: సంచిక 188 | విజయవాడ, జనవరి 8, 1968 సోమవారం | 6 పేజీలు 12 పైసలు

File Copy
121004

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

చెల్లింపులన్నీ మేనేజరు
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

నిజలింగప్ప పట్ల ప్రజానురాగం

హైదరాబాద్, జనవరి 7— కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నికయిన శ్రీ ఎస్. నిజలింగప్పకు ఆంధ్ర రాజధాని పౌరుల అపూర్వ ఆదరాభిమానాలు పెల్లుబికే రీతులలో నేడు అభివ్యక్తమయినవి. మేడిపల్లి బాల్కంపేటనుంచి పూలవాన కురిపించడంతోపాటు ఊరేగింపు సందర్భంలో పోలీసు బందోబస్తు అధిగమించి ఆయనతో కరచాలనం చేయడానికి ప్రజలు ముందుకు తోసుకువచ్చారు.

శ్రీ నిజలింగప్పకు ఆంధ్ర రాజధాని అపూర్వ స్వాగతం

పదిమైళ్ల పొడవున బ్రహ్మాండమైన ఊరేగింపులో కాంగ్రెసు నాయకులకు ఐదు లక్షల మంది జేజేలు

కాంగ్రెసు మహాసభల సందర్భంగా కలకలలాడుతున్న జంటనగరాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) లాల్‌బహదూర్ నగర్, జనవరి 7—

మద్రాసు నుంచి స్పెషల్ రైలులో ఇక్కడికు నేటి ఉదయం వచ్చిన కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ ఎస్. నిజలింగప్పకు అఖండ స్వాగతం లభించింది.

శ్రీ నిజలింగప్పతో పాటు అధ్యక్ష పదవి విరమణ చేసనున్న శ్రీ కామరాజ్ కూడా వున్నారు. సికిందరాబాద్ స్టేషన్‌లోకి స్పెషల్ రైలు వస్తున్న సందర్భంలో "కాంగ్రెసు జిందాబాద్" అంటూ దిక్కులు పిక్కటిల్లే నినాదం వినవచ్చింది. స్టేషన్‌ను అందంగా అలంకరించారు. మామిడి తోరణాలు, పూలతో నేత్రపర్వంగా స్వాగత ఏర్పాటు జరిగాయి.

రైలు స్టేషన్‌లోను, వెలుపల స్వాగతం యివ్వడానికి వచ్చిన జనసందోహాన్ని అదుపులో పెట్టడానికి పోలీసులు, కాంగ్రెసు వలంటీర్లు ఎంతో శ్రమపడవలసి వచ్చింది.

శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్ రైలు పెట్టె నుంచి దిగే సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం పూలమాలతో స్వాగతం చెప్పారు. మైసూరు ఎద్దుమత్తిక్కి, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ కూడా స్వాగతం ఇవ్వడానికి వచ్చినవారిలో వున్నారు.

శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్‌లను ఊరేగింపుగా తీసుకొని వెడుతున్న సందర్భంలో జంటనగరాల పౌరులు హృదయపూర్వక స్వాగతం యిచ్చారు. ఉభయ నాయకులకు ఇద్దరు బాలికలు హారతి యిచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ముందునడుస్తుండగా, శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్‌లు వెనుక వస్తున్నారు. స్టేషన్ ఎదుటనుంచి వున్న కారు వద్దకు నాయకులు వెడుతున్న సమయంలో ఎడు వైపుల నున్న సంప్రదాయ దుస్తులలో వున్న బాలికలు పూలవాన కురిపించారు.

రైల్వే ప్లాటుఫారం వద్ద కాంగ్రెసు నాయకుల రాక సందర్భంలో స్వాగతం యిచ్చేందుకు ఏర్పాటుచేసిన "నాదస్వరం", "నిజలింగప్ప జిందాబాద్", "కాంగ్రెసు జిందాబాద్" నినాదాలతో మారుమోగుతూ వచ్చింది.

ఊరేగింపు ప్రారంభానికి ముందు శ్రీ నిజలింగప్ప కాంగ్రెసు సేవాదళం వలంటీర్ల గౌరవ వందనం స్వీకరించారు.

బ్రహ్మాండమైన ఊరేగింపు ముందు మోటారు సైకిళ్ళపై వలంటీర్లు వున్నారు. ఊరేగింపులో సైకిళ్ళ లారీలో రైతులు టూలిచ్చు కూడా పాల్గొన్నారు.

ఊరేగింపు ఎనిమిదిన్నర దూరంలో వున్న అతిథి భవనానికి వెళ్ళింది.

శ్రీ నిజలింగప్పతోపాటు శ్రీ కామరాజ్, శ్రీ బ్రహ్మానందరెడ్డి వున్నారు.

కాంగ్రెసు నాయకులకు దాదాపు అయిదు లక్షల మంది స్వాగతం యిచ్చారు.

నాయకులు స్టేషన్‌కు వచ్చి, స్వాగతం ఏర్పాట్లను పర్యవేక్షించినట్టికి స్పెషల్ రైలు రావడంతోనే దాదాపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్‌ను జన సమూహం చుట్టు ముట్టగా ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి ఇతరులు వెలుపలికి తీసుకువచ్చారని వచ్చింది.

స్పెషల్ రైలులో కాంగ్రెసు నాయకులతో పాటు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి, మాజీ మంత్రులు శ్రీ ఎస్. టి. పి. పట్టాభిరామారావు, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి కూడా వచ్చారు.

స్పెషల్ రైలు మద్రాసునుంచి నేటి ఉదయం సరిగా పది గంటలకు సికిందరాబాద్ స్టేషన్‌కు వచ్చింది.

జనంలో చుక్కలుదిలినవారిలో కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు కూడా వున్నారు.

ఇదివరకు జనం విలవిలదానికి స్థలం లేనందున వేలాది కార్మికులు జంటనగరాల పౌరులు కింగ్స్‌వే, మహాత్మాగాంధి రోడ్డు కిరువైపులా విలబడివున్నారు. సికిందరాబాద్ స్టేషన్ నుంచి లాల్‌బహదూర్ నగర్ వరకు దారిపొడువునా జనసందోహం రోడ్డు కిరువైపులా విలబడ్డారు. అనేక మంది ఊరేగింపుతో పాటు ఎడుగెత్తుతూ వెళ్ళారు.

ఊరేగింపు ముందు శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్, శ్రీ బ్రహ్మానందరెడ్డి ఓపెన్ కారులో వున్నారు. కారులో ముందు సీటులో శ్రీ కాకాని వెంకటరత్నం కూర్చున్నారు. వెనక సీటులో మధ్యలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇరువైపుల శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్ కూర్చున్నారు.

వల్లభ్ ఎదురు రోడు వద్దకు ఊరేగింపు వచ్చినప్పుడు నగర మేయరు శ్రీ కొండారెడ్డి నాయకులకు పూలమాలలు వేశారు.

ఊరేగింపు మహాత్మా గాంధి రోడ్డు, రాష్ట్రపతిరోడ్డు, బాంబ్‌బండ్, ఇక్షీపీదాగ్ అబిడ్స్ సర్కిల్, మోజంజాహి మార్కెటు, గాంధి విగ్రహం, నాంపల్లి, లాల్ బహదూర్ స్టేడియం మీదుగా వెళ్ళింది. దారి పొడవునా 71 అర్చీలను నిర్మించారు.

ఊరేగింపును చూడడానికి దారి పొడవునావున్న భవనాలపైన, చెట్లపైన, ప్రహరీ గోడలపైన ప్రజలు గంటల తరబడి నిలబడి వున్నారు.

ఊరేగింపు అబిడ్స్‌కురావడానికి దాదాపు రెండు గంటలు పట్టింది.

మొత్తం ఎనిమిదిన్నర పొడవు మార్గంలో ఊరేగింపు రావడానికి దాదాపు మూడు గంటలు పట్టింది.

ముందుకు తోసుకొస్తున్న జనసందో

(మిగతా 4వ పేజీలో)

కొత్త వర్కింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక

పదవ తేదీన జరపాలని నిర్ణయం

హైదరాబాద్, జనవరి 7— కాంగ్రెసు కొత్త వర్కింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక పదవ తేదీన జరుగుతుంది.

నామినేషన్లను తొమ్మిదవ తేదీ ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటలోపుగా దాఖలుచేయాలి.

నామినేషన్లను ఎత్తివేసిన రెండు గంటల తరువాత అభ్యర్థులు, ఉప సంహరణలు పాయంత్రం అయిదు గంటలలోపు జరిగాలి.

ఓటింగ్ పదవ తేదీ ఉదయం తొమ్మిది, మధ్యాహ్నం ఒంటిగంట మధ్య జరుగుతుంది.

ఈ కార్యక్రమాన్ని కాంగ్రెసువర్కింగ్ కమిటీ రూపొందించింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. మణ్యాన్ రిటర్నింగ్ ఆఫీసరుగా వుంటారు.

శ్రీ కె. రఘురామయ్య పోటీచేసే అవకాశం

హైదరాబాద్, జనవరి 7— కొత్త కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి ఎన్నికల నిమిత్తం నిన్న ఇక్కడ ఎ. ఐ. సి. సి. సభ్యుల మధ్య ఇచ్చగొట్టి జరగడం జరిగాయి.

ఎన్నిక ద్వారా భర్తీ కావలసిన స్థానాలు ఏడు వాటికి డాక్టర్ సమరుభగ సింగ్, శ్రీ దాదిరామ్ భగత్ శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, శ్రీ దినేష్‌సింగ్, శ్రీ పి. వి. గుప్తా శ్రీ మోహన్ లాల్ సుఖాడియా, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ రామ్‌కృష్ణ హెగ్డే, శ్రీ కె. డి. మాలవియ శ్రీ కె. రఘురామయ్య పోటీ చేయగలరని భావిస్తున్నారు.

ఇప్పటి వరకు నామినేషన్ పత్రాలు వున్న శ్రీ అతుల ఘోష్, ఎస్. కె. పాటిల్ కూడా ఈ నారి పోటీచేయవచ్చునని చెప్పుకొస్తున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి కమిటీకి నామినేటు కావడం ఆయన పార్లమెంటరీ బోర్డులో శ్రీ సంజీవరెడ్డి లోకసభ స్పీకరుగా ఎన్నిక కావడంతో ఖాళీ అయిన స్థానానికి కూడా ఎన్నిక కావచ్చు

రైల్వే స్టేషన్‌వద్ద స్వాగతం విశేషాలు

సికిందరాబాద్ స్టేషన్‌వద్ద కాంగ్రెసు నాయకులకు స్వాగతం ఇవ్వడానికి వచ్చిన వారిలో కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య, కేంద్రంలో వి. ఆంధ్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర మంత్రులు కూడా వున్నారు.

స్పెషల్ రైలు రావడానికి గంటముందు

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం

రాజకీయ తీర్మానం రచనకు ఉపసంఘం

విషయ నిర్ణయ సభలో ఆర్థిక పరిస్థితిపై మురార్జీ ప్రకటన చేయాలని కూడా నిర్ణయం

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 7—

కాంగ్రెసు మహానభ విషయ నిర్ణయసభలో ప్రతిపాదించనున్న రాజకీయ తీర్మానాన్ని రూపొందించే నిమిత్తం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు ఉన్నతాధికార ఉప సంఘాన్ని ఏర్పాటుచేసింది.

ఆర్థిక పరిస్థితిపై సమగ్రమైన ప్రకటన చేయడంతో ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ చర్చను ప్రారంభించాలని కూడా వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

వర్కింగ్ కమిటీ సమావేశాన్ని గురించి రాదని, రెండిటిపై విడివిడిగా తీర్మానాలు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పత్రికల వుండాలని వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా వారికి వివరిస్తూ వర్కింగ్ కమిటీ ఇష్టాగోష్ఠి సమావేశంలో రూపొందించిన 1500 మాటల తీర్మానం ప్రాతిపదికగా చర్చ అభిప్రాయపడింది.

జరిగినదని అన్నారు.

రాజకీయ, ఆర్థిక సమస్యలను జోడించి

(మిగతా 5వ పేజీలో)

కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధాని ప్రసంగాలలో తెలుగు పలుకులు

హైదరాబాద్, జనవరి 7— కాంగ్రెసు కొత్త అధ్యక్షుడు, ప్రధాని నేడు తమ మొదటి బహిరంగసభలో కొన్ని తెలుగు మాటలను ఉపయోగించారు.

శ్రీమతి గాంధి యువజన కాంగ్రెసు సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ, ఆంధ్ర ముఖ్యమంత్రిని బ్రహ్మానంద రెడ్డిగారు అని, శ్రీ నిజలింగప్పను నిజలింగప్ప గారు అని అన్నారు.

హైదరాబాద్‌లో తాను వుంటే ఆరు రోజులలో మరికొంత తెలుగు నేర్చుకొనగలనే ఆశాభావాన్ని ఆమె వెలిబుచ్చారు.

ఈ పదవుకు అధ్యక్షత వహించిన శ్రీ నిజలింగప్ప యువకుల పక్షాన నిలబడి తీసుకొంటూ, "మళ్ళీ వస్తాను" అని తెలుగులో అన్నారు.

తెలుగులో మాట్లాడాలని తరచు ఎంతగా అభిలాష వున్నప్పటికి తనకు ఆ భాషాజ్ఞానం తగినంత లేదని అయిన అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తన ప్రసంగాన్ని ఇంగ్లీషులో ప్రారంభించగా ప్రేక్షకులలో అధిక భాగం తెలుగులో ప్రసంగించాలని కోరారు. అప్పుడు అయిన "ఇంగ్లీషు వారు అంతా రాదు" అని అంటూ తెలుగులో ప్రసంగించారు.

ప్రధానికి ఘనస్వాగతం

హైదరాబాద్, జనవరి 7— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ఇక్కడికు వచ్చిన సందర్భంలో వేలాది ఆమెకు ఘన స్వాగతం యిచ్చారు.

శ్రీమతి ఇందిరా గాంధితోపాటు ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్, మాజీ ఆహార శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూడా వచ్చారు.

ప్రధానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పద్మం భూషణ్‌శెట్టి, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, కేంద్ర ఉక్కు, గనుల శాఖామంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, ఇంతకు పూర్వం ఇక్కడికు వచ్చిన ఇరవై కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, స్వాగతం చెప్పారు.

ప్రధాని ప్రత్యేకంగా వచ్చిన కొద్దిసేపటికి కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ దినేష్ సింగ్ కూడా వచ్చారు.

శ్రీమతి ఇందిరా గాంధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు, శ్రీ కాకాని వెంకటరత్నం ప్రభృతులు స్వాగతం చెప్పి పూలమాలలు వేసారు దాదు.

ప్రధాని రాష్ట్రభవన్‌లో వుంటారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, తదితర ప్రముఖులు కాళ్ల విమానాశ్రయం నుంచి కదలగానే వేలాది ప్రజలు నుదిర్చి హర్షధ్వానాలు చేశారు.

విమానాశ్రయం నుంచి రాష్ట్రభవన్ వరకు గల ఏడు మైళ్ళ పొడవునా రోడ్డుపై పలు చోట్ల ప్రజలు గుమిగూడి ప్రధానికి ఘన స్వాగతం చెప్పారు.

మొత్తం మార్గం పొడవునా ఆర్చీలతో, కాంగ్రెసు జెండాలు తోరణాలతో అలంకరించారు ఆర్చీలపై ప్రధానికి స్వాగతం తెలుపుతూ వినాదాలు వ్రాశారు.



హైదరాబాద్‌లో దాదాపు అయిదులక్షల మంది వీక్షించిన కాంగ్రెసు కొత్త అధ్యక్షుని ఊరేగింపులో ఒక భాగం (మరికొన్ని ఫొటోలు 3 వ పేజీలో)

సికిందరాబాద్ స్టేషన్‌లో విగగానే శ్రీ నిజలింగప్పకు భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు హారతులిచ్చారు.



1968 జనవరి 8 సోమవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ అష్టమి
అష్టమి: ఉ॥ 9.59 రేవతి: మ॥ 11.10
వర్జ్యం: లేదు

1968 జనవరి 9 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ నవమి
నవమి: మ॥ 12.00 అశ్వని: మ॥ 1.37
వర్జ్యం: ఉ॥ 9.13 నుంచి 10.59 వరకు
దు॥ రా॥ 12.16 .. 3 03 ..

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

ఇండో-పాక్ సంబంధాలు

ఆరు నెలలు స్నేహం చేసే వారు వీరవుతారని సామెత. చైనాతో చెలిమి చేసిన పాకిస్తాన్ దౌత్య మర్యాదల విషయంలో చైనా అడుగు జాడలనే అనుసరిస్తున్నది.

ఢాకాలోని మన డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయంలో ప్రథమ కార్యదర్శిగా పని చేస్తున్న శ్రీ పి. ఎన్. ఓరూను పాకిస్తాన్ ప్రభుత్వం 24 గంటలలోగా దేశం విడిచి వెళ్ళవలసిందిగా ఆజ్ఞాపించింది. ఆయన తమ దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాడని అపకీర్తి వేసింది.

దీనికి ప్రతిక్రియగా ఇండియా ప్రభుత్వం ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో పనిచేసే ఉద్యోగిని 24 గంటలలోగా వెళ్ళిపోవలసిందిగా ఉత్తర్వు చేసింది. ఇదంతా అతిత్వరితంగా జరిగిపోయింది.

దీనితో ఇండియా, పాకిస్తాన్‌ల సంబంధాలు మరొకసారి విషమించాయి. మన దౌత్యోద్యోగులపై ఆధార రహితంగా ఆరోపణలు చేయడం, వారిని దేశం నుంచి వెడలనడవడం పాకిస్తాన్‌కు ఇది మొదటిసారికాదు. అప్పుడప్పుడు జరుగుతూనే వున్నది. కాని, ఈసారి అది జరిగిన సమయం మాత్రం ప్రత్యేకించిగమనించదగింది.

షేక్ అబ్దుల్లాను సుహృద్భావ సూచకంగా ఇండియా ప్రభుత్వం ఇటీవలనే విడుదల చేసింది. విడుదలకాగానే ఆయన ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య స్నేహాన్ని నెలకొల్పడమే తన ధ్యేయమని, దానికోసం తన యావజ్జీవితాన్ని ధారపోస్తానని ప్రకటించారు. ఉభయ దేశాల మధ్య యుద్ధమే జరిగితే ఇక్కడి ముస్లిములు, అక్కడి హిందువులు నష్టపడతారని ఆయన హెచ్చరించారు.

అబ్దుల్లా ప్రకటనలు తమకే అనుకూలంగా వున్నట్లు పాకిస్తాన్ వ్యాఖ్యానించింది. కాని, బహుశా వాటిలోని ఈ భాగం దానికి రుచించకపోయి వుండవచ్చు. కనుకనే అబ్దుల్లాకు చెంపపెట్టుగా దౌత్యోద్యోగి బహిష్కరణ ద్వారా ఇండియా పట్ల తన విద్వేషాన్ని మరొకసారి వెల్లడించింది.

మొన్నటి పత్రికా గోష్ఠిలో ప్రధాని ఇందిరాగాంధి పాకిస్తాన్‌తో మనం స్నేహాన్నే కోరుతున్నట్లు పునరుద్ఘాటించడమే కాదు, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో ముఖాముఖి చర్చలకైనా తాను సిద్ధమేనని విస్పష్టంగా ప్రకటించారు. అయితే, అట్టి చర్చలకు ముందు వాటికి అనుకూల వాతావరణం ఏర్పరచడం అవసరమని ఆమె అన్నారు. దీనికి సమాధానమే తావచ్చు పాకిస్తాన్ ప్రభుత్వం చర్య. చర్చలకు అనుకూల వాతావరణానికి బదులు బుద్ధిపూర్వకంగా పాకిస్తాన్ ప్రభుత్వం ప్రతికూల వాతావరణాన్ని కల్పించింది. ఈ చర్య తర్వాత ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ సహృదయుడని తాను విశ్వసిస్తున్నట్లు మొన్న చెప్పిన మాదిరిగా షేక్ అబ్దుల్లా మరొకసారి చెప్పగలరా?

కాశ్మీర్ పై మన వైఖరిలో మార్పులేదని, ఆ వైఖరి పరిధిలోపల ఎట్టి సర్దుబాట్లకైనా అవకాశం కలదని ప్రధాని ఇందిరాగాంధి మొన్నటి గోష్ఠిలో వెల్లడించారు. కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమన్న మాటకు తిరుగులేదు. కాని, ఉభయదేశాల మధ్య స్నేహ సంబంధాలు నెలకొల్పవలసిన అవసరం దృష్ట్యా చిత్తశుద్ధితో చర్చలు జరపడానికి ఇండియా సిద్ధంగానే వున్నది. కాని, మొన్నటి ఢాకా ఉదంతం వంటి వర్యలను పాకిస్తాన్ తిరిగి తిరిగి చేస్తున్నకొద్దీ ఉభయదేశాల సంబంధాలు మరింత చెడిపోకుండడమే తప్ప చర్చలకు అనుకూల వాతావరణం ఏర్పడడం అసంభవం. ఈ పరిస్థితిలో అబ్దుల ఇంకా ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సామరస్య సాధనను తన జీవిత కర్తవ్యంగా భావించడం ఆశ్చర్యం కలిగించక తప్పదు.

కాంగ్రెసు విద్వేషం తెచ్చిన విపరీత పరిణామాలు

శ్రీ జి. సి. కొండయ్య

చాలాకాలంగా భారత రాజకీయ పరిణామాలలో గర్భితమైవున్న అరాజక-ప్రజాస్వామ్య వ్యతిరేక పోకడలు 1967 ప్రారంభంలో జరిగిన నాలుగవ జనరల్ ఎన్నికలు వాటి ఫలితాలలో స్పష్టంగా రాజకీయ వీధులలో ప్రతిధ్వనిస్తున్నాయి. ఇవి వినిపిస్తున్నా-కనిపిస్తున్నా-ఏమీ జరగలేదని దస్సరించే ప్రమాదాలు వుంటాయి. వుంటే వారిని చూచి జాలి పడ్డంతప్ప ఇంకేమీ అనలేము. కాని సంఘంలో మంచికీ చెడ్డకు ఒక పోకడకు పట్టుబడిన తరువాత పరిణామం దానిని అరికట్టలేనప్పుడు దాని సంపూర్ణ స్వరూపం, ఫలితాలను సంఘం మొత్తం అనుభవించక తప్పదు. మానవ చరిత్ర పరిణామాన్ని పరిశీలించినవారైనా ఈవిషయాలను అంగీకరించుతారు. నాల్గవ జనరల్ ఎన్నికలకు ముందు దృశ్యం ఇక్కడ అప్రస్తుతం. గత సంవత్సరం పరిణామం ఏమిటనిచ్ఛిస్తుంగా చూస్తే రానున్న కాలం ఎలా వుండగలదో వూహించడం కష్టంకాదు.

బిహారుకి కాంగ్రెసులాంటి పెద్ద పార్టీమంది నేడు అనూహ్యంగా అధికారంలోకి వచ్చిన ఏపార్టీ కూడా పరిణామాన్ని వూహించలేదు. ఈ విషయం విపక్ష పార్టీల ఎన్నికలముందు దాటి అంచనాలు వెల్లడిస్తాయి. దీనివి ఇట్టి దేశంలో ప్రజా పోకడలను రాజకీయ పార్టీలు అంచనా వెయ్యలేకపోయినవనేది స్పష్టం. ఇంత ఓటమి సంభవిస్తుందని కాంగ్రెసు కాని, అధికారానికి వస్తామని ప్రతిపక్షాలు కాని భావించడంలేదు. పరిణామాల ప్రకటిత మవడంతో రూపొందిన దృశ్యం అయా వార్టీలను విచిత్రమైన సంయోగంలో ఇరికించింది.

కాంగ్రెసు మొదట మితవాద కమ్యూనిస్టుపార్టీల వరకు బూర్జువా-భూస్వామ్య అభివృద్ధి విరోధక, సామ్రాజ్యవాద గులాంగిరి పార్టీలు కాపున-శ్రామిక వర్గ నాయకత్వాన "పెపుల్స్ డెమోక్రటిక్ రాజ్య" స్థాపన జరగలంటే పై పరిణామాలకి వ్యతిరేకంగా-బహుముఖ సంఘటనలు, పోరాటాలు నిర్వహించాలని అతివాద కమ్యూనిస్టుల అంతరా. కాంగ్రెసులో వున్న అభ్యుదయ పోకడిస్టు వర్గాలతో కలసి కాంగ్రెసులో ఒక భాగంగాను, జనసంఘం, స్వతంత్ర పార్టీలను మినహాయించి, ఇతర పార్టీలను ఏకంచేసి జాతీయ ఐక్య సంఘటన ద్వారా ప్రజాస్వామ్య జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించాలని మితవాద కమ్యూనిస్టుల సంఘా. అయితే, స్వతంత్ర జనసంఘం పార్టీలు, కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా నిలబడితే కాంగ్రెసుతోనాహా బేషరతుల కాంగ్రెసులో ఒక భాగంతోనైనా కలసి జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచాలని అభిప్రాయాన్ని ప్రకటించితే, కాంగ్రెసు దానికలి తన సొంత కార్యక్రమంతో ఐక్యసంఘటనలకు వ్యతిరేకంగా, ఒంటరిగా నిలబడ దలచింది. ఇది ఎన్నికలకు ముందు ఎన్నికలు జరుగుతున్నప్పటి రాజకీయ అభిప్రాయ చిత్రణ.

ఎన్నికలు అయిపోయి, పరిణామాలు ప్రకటన కావడంతో రాజకీయ పార్టీల అంచనాలు ఎలా అదృశ్యమయ్యాయో, వాటి కార్యక్రమాలు అలా అయోమయమై పోయినాయి. అన్ని రాష్ట్రాలలోను కాంగ్రెసు బలం కుదించబడినా అన్నిటికన్నా పెద్ద పార్టీగా అది బయటపడింది. కాని చాలా రాష్ట్రాలలో కాంగ్రెసేతర పార్టీలు ఎకమైతే అధికారానికి వచ్చే అవకాశం కలిగింది. రాజకీయ అయోమయానికి ఇది చాలదా? అన్నట్లు వివరీతంగా ఇండిపెండెంట్ల చాలా రాష్ట్రాలలో ఎన్నికలకు ముందే కొన్ని రాష్ట్రాలలో చిన్నాభిన్నమైన కాంగ్రెసువాదులు పోటీపార్టీలను పెట్టుకొని కాంగ్రెసు శక్తిని తగ్గించడానికి కారణమైనారు. బెంగాల్, బిహారు, ఒరిస్సా వగైరా రాష్ట్రాలలో బిహారుకి కాంగ్రెసు బలం అంత అనూహ్యంగా కుదించబడడానికి ఈ చీలికలు. కాంగ్రెసులో అంతర్గతంగా పరస్పర విధ్వంసం బలమైన కారణమైనప్పటికి అతిశయోక్తి కానేదు. ఎన్నికల అనంతరం రూపొందిన ఈ దృశ్యంలో రాజకీయ విశ్లేషణలు, అదర్శాలు అతి హేయంగా జీవంలేని తిడుకు జనసంఘం, స్వతంత్ర పార్టీలు కమ్యూనిస్టులతో కలసి మిశ్రమ మంత్రి వర్గంలో చేరాయి. ఇది అయాపార్టీల నగ్న అధికార తృష్ణను అతిహేయంగా బయటపరిచేసింది. కాని పైకి కనుపించే అయోమయ రాజకీయ నాటకంలో స్పష్టమైన విరోధమైన రాజకీయపరికరాలు ఇమిడివున్నాయి. దేశంలో వున్న అన్ని ప్రతిపక్షాలు ఒక సంఘటితత్వానికి గురిఅయినట్లవున్నాయి. ఈక్రమంలో కాంగ్రెసు పార్టీ అతిత్వరగా అంతర్ధానం కానున్నదనే దుర్వార్తకు ఇవి గురిఅయ్యాయి. కాంగ్రెసుతో పోట్ల పడడంలో, ద్వేషించడంలో ఎవరు ఉధృతంగా వుంటే భవిష్యత్తులో అధికారం వారిదని అభిప్రాయంతో ఏదుటలో పోటీపడుతున్నారు.

ఇట్టి ధాంధల కాంగ్రెసువ్యతిరేక పరస్పరవిరుద్ధ రాజకీయ పార్టీలను మిశ్రమ ప్రభుత్వాల ఏర్పాటుకు ప్రోత్సహించింది. కాని, ఈ మిశ్రమప్రభుత్వాలలోఎన్ని పార్టీలున్నాయో అన్నివిరిన్న సిద్ధాంతాలు, విధానాలు ఈ పార్టీలకు వున్నాయి. అంతే కాకుండా స్థానికంగా తిరిగి వారిని ప్రోత్సహిస్తే కేరళ జనవరంమ, పశ్చిమబంగలతో పరుగులు కలసి అధికారాన్ని చేజిక్కించుకోవడానికి మితవాదులను అధికారతృష్ణ ప్రోత్సహించింది. పంజాబ్, బిహార్, ఉత్తర ప్రదేశ్‌లలో నేటి కలుషిత అధికార పెనుగులాట ఇంటితో సమాప్తం కాదు. అదర్శాలు, విశ్వాసాలు, వాటి ఆధారంగా మేళవించబడి క్రమశిక్షణ క్రమేపి పన్నుయిపోయిన కాంగ్రెసులో అధికార పెనుగులాటే నిత్య కార్యక్రమం కావడం ఆశ్చర్యంలేదు. ఇట్టి వింత పరిణామంలో ఎదిన ఏ పార్టీకైనైనా ముఠా, కుల, ప్రాంతీయతత్వాలు ప్రాధాన్యతకు వస్తాయి.

అపవిత్రమైన కలయికలు

ఇంత సగ్గుంగా జరిగే పెనుగులాటలో అవకాశవాదుల పాత్ర అధికమవుతుంది. కాంగ్రెసు ఎన్నికలలో అనేకరాష్ట్రాలలో కకావికలయిపోవడంతో అవకాశవాదులు అధికారతృష్ణ తల్లో నిండుకొనడానికి ఎవరితో కలవడానికైనా సిద్ధమైనారు. ముఠా, కుల, కొట్లాటలతో ఎన్నికలకు ముందే కొన్ని రాష్ట్రాలలో చిన్నాభిన్నమైన కాంగ్రెసువాదులు పోటీపార్టీలను పెట్టుకొని కాంగ్రెసు శక్తిని తగ్గించడానికి కారణమైనారు. బెంగాల్, బిహారు, ఒరిస్సా వగైరా రాష్ట్రాలలో బిహారుకి కాంగ్రెసు బలం అంత అనూహ్యంగా కుదించబడడానికి ఈ చీలికలు. కాంగ్రెసులో అంతర్గతంగా పరస్పర విధ్వంసం బలమైన కారణమైనప్పటికి అతిశయోక్తి కానేదు. ఎన్నికల అనంతరం రూపొందిన ఈ దృశ్యంలో రాజకీయ విశ్వాసాలు, అదర్శాలు అతి హేయంగా జీవంలేని తిడుకు జనసంఘం, స్వతంత్ర పార్టీలు కమ్యూనిస్టులతో కలసి మిశ్రమ మంత్రి వర్గంలో చేరాయి. ఇది అయాపార్టీల నగ్న అధికార తృష్ణను అతిహేయంగా బయటపరిచేసింది. కాని పైకి కనుపించే అయోమయ రాజకీయ నాటకంలో స్పష్టమైన విరోధమైన రాజకీయపరికరాలు ఇమిడివున్నాయి. దేశంలో వున్న అన్ని ప్రతిపక్షాలు ఒక సంఘటితత్వానికి గురిఅయినట్లవున్నాయి. ఈక్రమంలో కాంగ్రెసు పార్టీ అతిత్వరగా అంతర్ధానం కానున్నదనే దుర్వార్తకు ఇవి గురిఅయ్యాయి. కాంగ్రెసుతో పోట్ల పడడంలో, ద్వేషించడంలో ఎవరు ఉధృతంగా వుంటే భవిష్యత్తులో అధికారం వారిదని అభిప్రాయంతో ఏదుటలో పోటీపడుతున్నారు.

ఇట్టి ధాంధల కాంగ్రెసువ్యతిరేక పరస్పరవిరుద్ధ రాజకీయ పార్టీలను మిశ్రమ ప్రభుత్వాల ఏర్పాటుకు ప్రోత్సహించింది. కాని, ఈ మిశ్రమప్రభుత్వాలలోఎన్ని పార్టీలున్నాయో అన్నివిరిన్న సిద్ధాంతాలు, విధానాలు ఈ పార్టీలకు వున్నాయి. అంతే కాకుండా స్థానికంగా తిరిగి సంఘర్షణలలో ఈ పార్టీలకు సంబంధించిన వ్యక్తులు ఇరికించబడి వున్నారు. ఇతరత్రా వైపులు అతిప్రమాదకరమైన, తీవ్రమైన విద్వేష వైరుధ్యాలు వుండనే వున్నాయి. కాంగ్రెసుపై వున్న ద్వేషంమధ్య సహజంగా పెనవేసుకువున్న విశ్వాస వైరుధ్యాల మధ్య అధికార నిర్వహణ అదరణలో సంఘర్షణ అనివార్య మౌతుంది ఈ పార్టీలు దీనిని అరికట్టలేకపోవడం ఆశ్చర్యకరమైన విషయం.

ఇట్టి అంతర్గత వైరుధ్యాలు నిత్యం పైకి ఉనికి ఎక్కడుకక్కడ మిశ్రమ మంత్రి వర్గాల పతనం తప్పదు లేదు. వాటిని ఈ సంఘర్షణ వాటిని మనలుతున్న రాజకీయ పార్టీలు - వాటి అంత్య ఆశయాలు. ఇట్టి నిత్య అంతర్గత సంఘర్షణలు లేవనెత్తే అనూహ్య అరాచకం, దౌర్జన్య హింసాపూరిత వాతావరణంలో భారత రాజ్యాంగ వ్యవస్థ - ఇంకా దృఢమైన పునాదులు వేసుకోలేని ప్రజాస్వామ్యం పలబడగలదా? అనే ప్రశ్న విషయజ్ఞులను వేధిస్తున్నది.

భారతదేశంలో శ్రామికవర్గ నియంతృత్వం పేరుతో ఏకపక్ష ఎన్నికల తంతులో ఏకపక్ష నియంతృత్వ రాజ్యస్థాపనకు చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్న విషయం రహస్యంకాదు. రష్యా-చైనా తగాదాతో భారతదేశంలో పని చేస్తున్న నియంతృత్వ శక్తులలో చీలికలు కలిగి-అది అదర్శానికి చెరడానికి అనువరించే ఎత్తుగడలలో వైరుధ్యాలు ఏర్పడినాయి. ఇది ఒక రకంగా ప్రజాస్వామ్య శక్తులకు ప్రోత్సాహకరమైనా - రక్షణ ప్రమాదకర పరిణామం కూడా. ఎందుకంటే చైనా భారతదేశానికి పరిహద్దు కావడం, యుద్ధం, విప్లవం ద్వారా ఇతర దేశాలలో నియంతృత్వాలను నెలకొల్పాలని అది పథకం వేస్తుంది. చైనా మార్గం శ్రామిక ప్రజల పేరుతో కి సరైన మార్గమని విశ్వసించే శక్తులు దేశంలో వుండడం. దీనికితోడు పాకిస్తాన్-భారతదేశ వాదాలను చైనా సహాయంతో సాధించడానికి పాకిస్తాన్ సిద్ధమవడం తెలిసో, తెలియకో పాకిస్తాన్ తమ పేరిమని మార్క్యాంగా ఏమ్మే కొందరిదేశంలో వుండడం గమనార్హం. ఇట్టి అంతర్జాతీయ శక్తుల కలయిక ప్రమాదం ఏమీ వుండదని ఎవరు వూహించినా అర్థంలేని విషయమని చైనా, పాకిస్తాన్ దండయాత్రలు నిత్యం అన్ని విషయాలలోను అదేశాలు అనుసరించే వత్తిడులు తేటతెల్లం చేస్తాయి.

కాంగ్రెసుపట్ల ద్వేషం

కాంగ్రెసు వ్యతిరేక పేరుతో ఏమి జరిగినా వర వాతేదమ కొనడం ప్రజాస్వామ్యం కానేదు పనికట్టా - ప్రజాస్వామ్యం పేరుతోనే ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థ తల్లక్రిందులయ్యే దౌర్జన్య చర్యలు పురికొల్పడం, అంత్యంలో ప్రజాస్వామ్యం పునాదికి దెబ్బతీస్తే - దేశంలో నియంతృత్వ శక్తులకు సరిహద్దులలో పొంచివున్న శత్రు మూకలకు బేయాత నివ్వడం అవుతుందనేదికనిపిస్తున్న సత్యం. ఈ రాజకీయ అస్థిమితం - అయోమయ పరిస్థితులు దేశంలో స్పష్టమైన అరాజక బాధ్యతారాహిత్య, అసాంఘిక తత్వానికి పునాదులు వేసింది. భాషాసమస్య, పరిహద్దుల సమస్యలు, విద్యా సమస్యలు ఏవైనా కానీండి, ముందు విద్యార్థులు బయటికి రాగడం. వీటితో అసాంఘిక శక్తులు కలవడంతో కొన్నిరాజకీయ పార్టీలకు తక్కువ అవకాశం లభించి సమస్త పరిష్కార సంబంధ పద్ధతులను చెయ్యడం మంచి చేతి దాటుబాటులో. ఇతర సాధనాలతో గెరిల్లా యుద్ధానికి వీధులలోకి దిగడం పరిపాటి అయిపోయింది.

ప్రజాస్వామ్యంలో లభించే పౌరహక్కులను దుర్వినియోగం చేసిన ఏదేశంలో నూ ప్రజాస్వామ్యం నిలబడలేదు. ఏదో ఒక రకమైన నియంతృత్వమే ఆ దేశాల గతి అయింది. ఆదేశంగా అధికారం కోసం తటస్థమత ప్రజాస్వామ్యవాదుల ఐకాకుండా నియంతృత్వ శక్తుల నాయకత్వాన నడిచిన మిశ్రమ మంత్రివర్గాలు, ఐక్య సంఘటనలో ఏర్పడిన అధికార క్రమంలో ప్రజాస్వామ్య పక్షాలు నొమ్మయి. అస్థిమిత నియంతృత్వం ఏర్పడడానికి దోహదాలైనాయనే విషయం చరిత్ర పర్యవసానంగా చరిత్రలో ముద్రవేసివుంది. ఇదనేడు మిశ్రమ మంత్రివర్గాల పరిపాలనా పరిణామంలో కలిసివస్తున్న సత్యం. అన్ని రాష్ట్రాలలోను మిశ్రమ మంత్రివర్గాలలోను కమ్యూనిస్టుల పైన కమ్యూనిస్టేతర పార్టీలు అనేక ఆరోపణలు ఒకవైపు చేస్తూవుంటే, రెండవవైపు, కమ్యూనిస్టులలో రెండు వర్గాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ ఆరోపణలలో గర్భితమైన అర్థం ఒక్కటే మిశ్రమ మంత్రివర్గాలలో చేజిక్కిన పదవులను పదిలపరచుకొని ఇతర పార్టీలను అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారని వీటి అర్థం. నియంతృత్వ శక్తులు ఆశయం సంపూర్ణ ఏకఖండ నియంతృత్వమయినప్పుడు, ప్రలోభాలు, పదవులు అందుకు సాధనాలు మాత్రమే నన్నది స్పష్టం.

నేటి రాజ్యాంగం కలగజేసిన హక్కుల పుణ్యమా అటా ఈ ప్రజాస్వామ్య పార్టీలనేవి పెరగ గలిగాయి. అది అదృష్టమైతే ఇది అంత దొరకవు. అంతేకాదు, సర్వప్రభుత్వ తొక్కం లేకుండా ఈ దేశంలో నియంతృత్వం మలుపు కాకపోవచ్చు. అందుకనే 1967వ సంవత్సరం బయటపడిన భారత రాజకీయ దృశ్యం అతి ప్రమాదకరమైన దశకు చేరకోదనే గ్యారంటీ ఏమిటి? 1967 దేశంలో ప్రజాస్వామ్య శక్తులకు జాతీయ వాదులకు ఒక తీవ్రమైన సవాలు నిలబడింది. ఈ సవాలును ఎదిరించడానికి ప్రజాస్వామ్య పక్షాలు ముఖ్యంగా కాంగ్రెసు పక్షం దేశవ్యాపితంగా జాతీయతను, ప్రజాస్వామ్య చైతన్యాన్ని రేకెత్తించే సాధనాలుగా పార్టీలను పదునెక్కించడం ద్వారానే ఈ సవాలును సమర్థవంతం దొరకచ్చు.

హైదరాబాద్ కాంగ్రెస్ మహాసభ కర్తవ్యాలు

ప్రధాని, ఉపప్రధాని, కేంద్ర హోంమంత్రి అభిప్రాయాలు

హైదరాబాద్, జనవరి 7— హైదరాబాద్‌లో జరిగే కాంగ్రెసు మహాసభ కాంగ్రెసు సంస్థ అదుపుకీకరణకు దోహదంచేయగలదని, ముందు రానున్న చిక్కులను అధిగమించడానికి సహాయపడగలదని తాను ఆశిస్తున్నానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

71 వ కాంగ్రెసు మహాసభ సందర్భంలో తీసుకొన్న మా వెనిరీకు అమె సందేశం యిస్తూ ఈ విషయం పేర్కొన్నారు.

"పరిస్థితులు మారుతున్నాయి. అయితే సవాలును ఎదుర్కొనడం ద్వారా, సహజాపేతంగా వ్యవహరించడం ద్వారా సంస్థ లేదా జాతి బలాన్ని, సమర్థ స్వరూపాన్ని పరిరక్షించుకోగలవు. ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య ఉద్యమంలో గణనీయమైన పాత్రను నిర్వహించింది. స్వల్ప వ్యవధిలో కాంగ్రెసు మహాసభకు ఏర్పాట్లు చేయడంద్వారా కాంగ్రెసు అదర్శాలపట్ల ఆంధ్రప్రదేశ్‌కు అపార గౌరవాభిమానాలు విదేశపు మరొక స్థాయిం వ్యక్తమయ్యాయి". అని అమె అన్నారు.

"ఉపాధ్యక్షతను స్వీకరించిన వారందరికి నా దన్యవాదాలు"అని ప్రధాని అన్నారు.

ఉపప్రధాని సందేశం

ఉపప్రధాని శ్రీ మొరార్జి దేశాయ్ సందేశం పంపుతూ కాంగ్రెసు సంస్థకు పార్లమెంటరి విభాగానికి మధ్య మరింత సమన్వయం, సహకారం అవసరమని అన్నారు. కడదిన ఎన్నికల గుణపాఠాన్ని విస్మరించకుండా వుండడానికి ఈ పద్ధతి అత్యంత అవసరమని అయన ఉద్ఘాటించారు.

ఎన్నికల అనంతరం జరిగే ఈ మహాసభ పరిశీలించవలసిన అంశాలు అనేకం వున్నాయని అయన అన్నారు. హైదరాబాద్ కాంగ్రెసు మహాసభ కాంగ్రెసు ప్రతిష్ఠ పునఃస్థాపితం చేయడానికి దోహదం చేయగలదని ఆశాభావాన్ని అయన వ్యక్తపరచారు. ప్రజలకు సేవ ప్రయోజనాలే దృక్పథం అవలంబించాలని అయన అన్నారు. కాంగ్రెసు సంస్థ లక్ష్యం అదేనని అయన స్పష్టపరచారు.

హోమ్ మంత్రి సందేశం

కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవన్ సందేశం పంపుతూ మన్నికతో, ప్రగతి పాదనలో హైదరాబాద్ కాంగ్రెసు మహాసభ స్పష్టమైన నిర్ణయాత్మకమైన మార్గాన్ని చూపించగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

దేశంలో రాజకీయ, సాంఘిక వాతావరణం హింసాత్మక ధోరణిలో కలుషితమైన పరిస్థితిలో కాంగ్రెసు మహాసభ జరుగుతున్నదని, ప్రజాస్వామ్య సంప్రదాయాలపట్ల ప్రజల విశ్వాసం సడలినదని అయన అన్నారు. ఈ పరిస్థితిలో ప్రజాస్వామ్య అదర్శాలపట్ల ప్రజలలో విశ్వాసం తిరిగి పాదుకొనేందుకు కాంగ్రెసు సంస్థ కృషిచేయాలని హింసాత్మక ధోరణులను అరికట్టేందుకు కాంగ్రెసుసంస్థపై ప్రత్యేక బాధ్యత వున్నదని అయన అన్నారు.

దేశ చరిత్రలో అపూర్వ సంఘటన

1885 లో కాంగ్రెసు సంస్థ సంస్థాపన

న్యూఢిల్లీ, జనవరి 7— 1885 లో జాతీయ కాంగ్రెసు ప్రథమ సమావేశం భారత దేశ చరిత్రలో చిరస్మరణీయమైన ఘటనగా సుప్రసిద్ధ చరిత్రకారుడు డాక్టర్ తారాచంద్ అభివర్ణించారు.

"భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర" ద్వితీయ సంపుటిని కేంద్ర రేడియో, సమాచారశాఖ అధ్యాపన ప్రచురించారు. ఈ గ్రంథంలో డాక్టర్ తారాచంద్ జాతీయ కాంగ్రెసు ప్రథమ సమావేశం ప్రాధాన్యం గురించి వివరించారు.

ఏడు సంవత్సరాల అనంతరం "స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర" ద్వితీయ సంపుటిని ముద్రించడం జరిగింది. ఏడు సంవత్సరాల క్రితం ప్రథమ సంపుటి వెలువడింది.

ద్వితీయ సంపుటి 640 పేజీలు. 1764 లో బక్సార్ యుద్ధం నాటి నుంచి బ్రిటిషు పరిపాలనను వ్యతిరేకంగా జరిగిన పోరాటాలను, ప్రజలలో వ్యక్తమయిన అసంతృప్తిని దీనిలో వివరించడం జరిగింది.

1857 లో సిపాయి తిరుగుబాటు, జాతీయ కాంగ్రెసు సంస్థాపన, రాజకీయ ఉద్యమం అభివృద్ధి. కడదిన శతాబ్దంలో సాంఘిక, మత సంస్కరణలు మున్నగు అంశాలను దానిలో వివరించడం జరిగింది.

జాతీయ కాంగ్రెసు సంస్థాపన దేశ చరిత్రలో అపూర్వ సంఘటనగా డాక్టర్ తారాచంద్ అభివర్ణించారు. దీని పర్యవసానంగా నూతన శకం ఆరంభమైనదని, రాజకీయ సమైక్యత అభివ్యక్తమయినదని, ప్రజల వాంఛను అది ప్రతిబింబంగా రూపొందిందని డాక్టర్ తారాచంద్ వివరించారు.

అయితే 1885 లోనే కాంగ్రెసు భవిష్యత్తును గురించి అంచనా వేయడం కష్టమని, కాంగ్రెసు సంస్థ అనేక క్లిష్ట సమస్యలు అధిగమించవలసివున్నదని. బ్రిటిష్ సామ్రాజ్య బలాధిక్యతను సవాలు చేయగల సంస్థగా రూపొందే ముందు కాంగ్రెసు సంస్థ ప్రభుత్వ ప్రముఖ్యాన్ని ప్రజల ఆదరణను కూడా పొందవలసి వచ్చింది అయన పేర్కొన్నారు.

అమెరికాలో గుండె మార్పిడి శస్త్ర చికిత్స

స్టాన్‌ఫోర్డ్, (కాలిఫోర్నియా) జనవరి 7— స్టాన్ యూనివర్సిటీ వైద్య కేంద్రంలో నేటి ఉదయం గుండె మార్పిడి శస్త్ర చికిత్స జరిగింది. దాని ఫలితం ఇంకా తెలియాల్సి వుంది.

అమెరికాలో చేసిన ఈ మార్పిడి శస్త్ర చికిత్సలలో ఇది రెండవది. అది పూర్తి కావడానికి దాదాపు అరు గంటలు పట్టింది.

ప్రఖ్యాత వైద్య నిపుణుడు డాక్టర్ నార్మన్ షుమ్ ఈ శస్త్ర చికిత్స జరిపారు.

హోంమంత్రితో షేక్ అబ్దుల్లా సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 7— కేంద్ర హోం మంత్రి శ్రీ వై.బి. చవన్‌తో షేక్ అబ్దుల్లా నిన్న 75 నిమిషాల పేపు సంప్రతించారు.

షేక్ అబ్దుల్లా విర్పంధం నుంచి విడుదలైన తర్వాత హోం మంత్రితో కలవడం ఇదే ప్రథమం.

ఈ సమావేశానంతరం అబ్దుల్లా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను హోం మంత్రి 1947 నుంచి ఇప్పటివరకు రాజకీయ పరిస్థితిని సమీక్షించామని తెలిపారు. పాకిస్తాన్ నాయకులతో సంప్రతించడానికి మీరు అడేశం పెట్టే విషయం శ్రీ చవన్‌తో సంప్రతించారా అన్న ప్రశ్నకు ఇంకా తమ సంప్రతింపులు అస్థాయికి చేరుకోలేదన్నారు.

కేంద్ర నాయకులతో సంప్రతింపులు జరపడంతో తన ప్రధాన ఉద్దేశమేదో షేక్ అబ్దుల్లా స్పష్టంచేయలేదు. ఇండియా పాకిస్తాన్ సంబంధాలను అభివృద్ధి పరచడం అయన లక్ష్యంలో ఒకటిగా చెబుతున్నారు.

అబ్దుల్లా పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలి అహ్మద్‌నుకూడా నేడు కలిశారు. న్యూఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయానికి వెళ్ళివచ్చారు. విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్‌తో షేక్ అబ్దుల్లా ఈ రాత్రి సందర్శించారు.

హైదరాబాద్‌కు పాటిల్ ప్రభృతులరాక

లాల్‌బహదూర్‌శాస్త్రి, జనవరి 7. భారత జాతీయ కాంగ్రెసు మహాసభకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విమానాల ద్వారా, రైళ్ళ ద్వారా నాయకులు రావడం నిన్న ప్రారంభం కావడంతో హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు కోలాహలంతో సందడాహ్వరితమైనాయి.

ఒన్న నగరానికి విచ్చేసిన నాయకులలో శ్రీ ఎస్. కె. పాటిల్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయి మున్నగు వారు వున్నారు.

దేశంలో కాంగ్రెసు సభ్యత్వం తగ్గుదల

—కార్యదర్శుల నివేదికలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 7—

కాంగ్రెసు పార్టీ ప్రాథమిక సభ్యత్వం లెక్కలనుబట్టి దేశంలో మూడవ వంతు ప్రజాదరణను అది కోల్పోయిందని తెలుస్తున్నది. కాంగ్రెసు పార్టీ కార్యదర్శులు సమర్పించిన నివేదికలో ఈ విషయం తేటతెల్లమైంది.

1964.65 లో కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం 1,74,00000 ఉండేదని కాని 1966.67 లో సభ్యత్వం గడువు అయిన మాసాలు పెరిగినప్పటికి అది 1,10,00,000 కి తగ్గిపోయిందని ఆ నివేదికలో వివరించబడింది.

సక్రియ సభ్యత్వం కూడా తగ్గిపోయింది. 1964.65 లో 3:2000 మేరకు ఉన్న సభ్యత్వం 1966.67 లో అది 208000 కి తగ్గిపోయింది.

రాష్ట్రాలవారీ సభ్యత్వాన్ని పోల్చిచూసినప్పుడు ఉత్తరహిందుస్థానంలో కాంగ్ర

ఊరేగింపు విశేషాలు

హైదరాబాద్, జనవరి 7 — నిన్నటివరకు ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థలో వున్న వర్గీయ ఓటాం దత్తపుత్రులు వదిలివుంది, నేడు స్టేషన్ వద్ద గాని, ఊరేగింపులోగాని ముందు వరుసలో గల కొద్దిమంది ప్రముఖులతోపాటు వున్నారు.

నాయకులు వున్న టూపులేని కారు వెనుకనేగల ప్రముఖులకు చెందిన రెండు కార్ల వెనుకనే ఒక జీపులో వారు కూర్చున్నారు. వీరు అందరూ ఖాదీ దుస్తులు ధరించి, గాంధీ టోపీలు పెట్టుకున్నారు.

నాయకుల కారు వెనుకనే మరి ఇద్దరు తోటి మంత్రులతో ఒక కారులో వున్న వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి లాల్‌బహదూర్ స్టేడియం సమీపంలోని నిజాం కాలేజి సెంటరులో నిజాం దత్తపుత్రులు కారు లోపలికి మారారు. ఆయన తిరిగి అసెంబ్లీవద్ద తన కారులోనికి వెళ్ళారు.

పరిశ్రమల మంత్రి శ్రీ వి.వి. గురుమూర్తి, శాసన సభ్యులు శ్రీ ఎం. ఎం. హషీం, మాజీ శాసన సభ్యుడు శ్రీ ఎం. ఎ. రషీద్‌గారలు ఊరేగింపుకు ముందుగా వెడుతూ, కింగ్స్‌వేలోను, మహాత్మాగాంధీ రోడ్డులోను, ఇరువైపుల నిరీక్షిస్తున్న ప్రజలకు విసనకర్రలవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అమితోత్సాహపూరితులయిన ప్రజలు దారి పొడవునా, భవనాల పైనుంచి పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంలో మొజాంజాహీ మార్కెట్ వద్ద యువకులు నిజలింగప్ప, కామరాజ్, ముఖ్యమంత్రి కూర్చున్న కారుపైన ఖాళీబుట్టను విసిరారు.

ఈ విధంగా ఆ కారుపై ఖాళీబుట్ట విసరబడడంతో ముఖ్యమంత్రి విస్మయుడైనారు.

దారి పొడవునా ఆనందోత్సాహాలతో ప్రజలు తమ ఇండ్లపైనుంచి పూలవర్షం కురిపించారు.

అసెంబ్లీ సమీపంలో బాడ్‌మహల్ వద్ద కొందరు కార్యకర్తలు ఊరేగింపులో పాల్గొన్న ప్రజలకు మంచినీరు అందజేయడానికి చల్లని పానీయం నింపిన గ్లాసులతో బారులుతీరి నిలబడ్డారు.

ఊరేగింపులో మంత్రులు ఉపయోగించిన మూడు ప్రభుత్వం కారులు దారిలో నిలిచిపోవడం, తిరిగి స్టార్టు కావడానికి వాటిని కొందరు త్రోయవలసి రావడం జరిగింది.

మంత్రి శ్రీ అరిగె రామస్వామి వున్న కారు ట్యాంక్‌బండ్ మధ్యలో అకస్మాత్తుగా ఆగిపోయింది. అప్పుడు కొందరు దానిని త్రోయవలసి వచ్చింది.

పంజాగుట్ట వద్ద ముందుకు దాటిపోయే ప్రయత్నంలో ఒక లారీ వ్యతిరేక దిశలో వున్న జీపును ఢీకొన్నప్పుడు, డ్రైవర్ బుద్ధిశాలితనంతోను, యుక్తితోను పెద్ద ప్రమాదం జరగకుండా నివారించాడు.

ఈ సంఘటన తర్వాత ఈ లారీ మరికొన్ని గజాలు వెళ్ళిన తర్వాత ముందువున్న పోలీసు అధికారి జీపును ఢీకొనగా, ఆ లారీ డ్రైవరును అరెస్టు చేయడం జరిగింది.



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌వద్ద కాంగ్రెసు కొత్త అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఊరేగింపు ప్రారంభదృశ్యం. కారులో కూర్చున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ కామరాజ్‌లను కూడా చిత్రంలో చూడవచ్చు

శాసనసభ్యులు పార్టీలు మార్చడంపట్ల కాంగ్రెసు కార్యదర్శుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 7—

గత జనరల్ ఎన్నికల అనంతరం శాసనసభ్యులు విరివిగా పార్టీలు మార్చడం, కాంగ్రెసు పార్టీ సభ్యులే అధికార పార్టీ అభ్యర్థులను ఓడించడానికి కృషి చేయడాన్ని కాంగ్రెసు కార్యదర్శులు శ్రీయుతులు టి. మణియన్ సాదిక్ అలీలు తమ నివేదికలో తీవ్రంగా విమర్శించారు.

శాసనసభ్యులు పార్టీలు మార్చడానికి సంబంధించి కాంగ్రెసుపార్టీ ఇతరులపై నిందారోపణ చేయలేదని వారు అన్నారు. ఈ విషయంలో కాంగ్రెసు దోషి ఎంత మాత్రం కాదని వారు అన్నారు. కాని హరియానా సంస్థానాలు మర్యాద వదలుకుని టివీ అదిగమించి పోయాయని, అందువల్ల ప్రతిపక్షాలకు, వీటికాహ్మైన వర్గాలకు దిగజారి పార్టీలు మార్చడాన్ని గురించి తీవ్రంగా ఆలోచించాలని వారు తమ నివేదికలో పేర్కొన్నారు.

శాసనసభ్యులు పార్టీలు మార్చే అధికారానికి నాందీ ప్రస్తావన చేసింది కాంగ్రెసు పార్టీయేననే విమర్శకు సమాధానంగా ఇది వరలో కాంగ్రెసేతర శాసనసభ్యులు కాంగ్రెసు పార్టీలో చేరారంటే వారు పదవులను గాని లేక పదవిపోయే మంత్రివర్గాన్ని రక్షించడానికి గాని లేక మరే ఇతర స్వలాభాలను ఆశించి గాని అటువంటి పనికి దిగలేదని వారు అన్నారు.

వారు అనాడు కాంగ్రెసులో చేరారంటే కాంగ్రెసు ద్వారా దేశానికి ఎక్కువ సేవ చేయవచ్చునని భావించడం వల్లగాక లేక అంతకు ముందు వారు ఉన్న పార్టీలు పెద్దాంతికంగాను, అవరణలోను వారిని వంత్రిప్తి పరచలేక పోవడం వల్లగాని జరిగిందేనని వారు పేర్కొన్నారు.

శాసన సభ్యులు పార్టీలు మార్చి ఏర్పరచుకున్న కనీస కార్యక్రమం ఆధారంగానే ఎక్కువచోట్ల మిశ్రమమంత్రివర్గాలు ఏర్పడ్డాయని వారు అన్నారు.

ప్రస్తుత పరిస్థితులనుబట్టి దేశంలో పరిపాలనా సామర్థ్యం స్థాయి పెరిగడంగాని, దానిలో నిజాయితీ పెంపొందడంగాని జరగలేదని వారు తమ నివేదికలో పేర్కొన్నారు. ప్రజలలో భద్రతగాని, సరసమైన ధరలకు ఆహారధాన్యాలు దొరకగలవనే విశ్వాసంగాని లేకుండా పోయిందని వారు అన్నారు.

ప్రజలలో నిరాశ, నిస్పృహలు

ప్రజలలో నిరాశ, నిస్పృహలు ఏర్పడ్డాయని వారు నివేదికలో పేర్కొన్నారు. కాంగ్రెసుపార్టీ ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం వున్నమాట నిజమే అయినప్పటికీ ప్రత్యర్థివర్గాలు ఉదారవైఖరిని అవలంబించవలసి ద్విముఖతో కాంగ్రెసేతర ప్రభుత్వాలు బలహీనతలను వెలుగులోకి తీసుకొనిరాకుండా వుండకూడదని వారు అన్నారు.

ప్రజల ఆకాంక్షలు, అవసరాలను తీర్చడానికి కాంగ్రెసు పార్టీ ద్విగుణీకృతోత్సాహంతో కృషి చేయాలని వారు అన్నారు.

కాంగ్రెసు ఓటమికి కాంగ్రెసు వాదుల కృషి

అధికార కాంగ్రెసు అభ్యర్థులను ఓడించడానికి కొందరు కాంగ్రెసువాదు చేసిన కృషిని వ్రాస్తూ, కాంగ్రెసు పార్టీలోని ముఠా రాజకీయాలు విద్రోహ స్థాయిని చేరుకున్నాయని వారు అన్నారు. ఇది తీవ్రమైన క్రమశిక్షణారాహిత్యం కిందికి వచ్చి పనిచేసే దీనిని సరిచూరించడంలో కొంత ఆలస్యత ఉన్నమాట నిజమేనని వారు అన్నారు.

ఇటువంటి కేసులకు సంబంధించి కొన్ని రాష్ట్రాలలో కొందరిమీద ఎ.ఐ.సి.సి క్రమశిక్షణాచర్యతీసుకున్నదని అయితేఅన్నిచోట్లా ఇది పాటించబడలేదని వారు తమ నివేదికలో వివరించారు.

స్పష్టంగా కనపడే సందర్భాలలో క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరిగిందని, కాని దృష్టి జరపవలసి వచ్చినచోట, అట్టి చర్యతీసుకున్నందున కొన్ని దుష్పరిణామాలు కలుగగలవని భావించిన సందర్భాలలో ఎటువంటి చర్య తీసుకోబడలేదని వారు అన్నారు.

గాంధీ టోపీ పోగొట్టుకొన్న శ్రీ బ్రహ్మానంద రెడ్డి

లాల్‌బహదూర్ నగర్, జనవరి 7— ఎప్పుడూ గాంధీ టోపీని ధరించకుండా ధరించే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు టోపీని ధరించని శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్‌తోపాటు టోపీ లేకుండానే వున్నారు.

సికింద్రాబాద్ స్టేషన్ నుంచి గ్రీన్ లాండ్స్ గెస్ట్‌హౌసుకు వెళ్లే 13 మైళ్ళ మార్గంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు నాయకులతో పాటు టోపీ లేకుండా అనుసరించారు.

అయితే, శ్రీ రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగా ఈ పని చేయలేదు. కాంగ్రెసు నాయకులకు స్వాగతమివ్వడానికి వచ్చిన ఆశేష ప్రజానీకం మధ్య చిక్కుకొన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి బయటపడే ప్రయత్నంలో ఈ టోపీ పోగొట్టుకొన్నారు.

మహా జనసందోహంలో చేరై, పెనుకబడిపోయిన శ్రీమతి నిజలింగప్ప, శ్రీ మతి బ్రహ్మానందరెడ్డి గారలు స్టేషన్ బయటకు వచ్చే వరకే, తమకు కేటాయించిన కారు అక్కడ లేదు.

వారు తర్వాత మరొక కారులో శ్రీ నిజలింగప్ప నివాసం అయిన గ్రీన్ లాండ్ కు చేరారు.

పశ్చిమ బెంగాల్‌లో రాజ్యాంగ ప్రతిష్టంభన

కొనసాగించడానికి ప్రతిపక్షాలు యత్నిస్తున్నట్టు కాంగ్రెసు వర్గాల భావన

లాల్‌బహదూర్ నగర్, జనవరి 7 — పశ్చిమ బెంగాల్‌లో రాజ్యాంగ సంక్షోభాన్ని పొడిగించి, మధ్యంతర ఎన్నికలకు దారితీసే పరిస్థితిని కల్పించడానికి కొన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా కృషిచేస్తున్నాయని కొంతమంది సీనియర్ కాంగ్రెసు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెసు మహాసభకు హాజరుకావడానికి ఇక్కడికి వచ్చిన ఈ నాయకులు దాదర్ ఘోష్ మంత్రివర్గాన్ని కాంగ్రెసు పార్టీ పూర్తిగా బలపరుస్తున్నందువల్ల రాష్ట్రంలో మధ్యంతరం ఎన్నికలు జరపాలనడంలో న్యాయం ఏమీ లేదని అభిప్రాయం వెలిబుచ్చారు.

ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌తో కలసి కాంగ్రెసు పార్టీ మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుచేసే సమస్యను స్థానిక కాంగ్రెసు నాయకులకు వదిలిపెట్టాలని కొంతమంది పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

పార్టీ భావన సభ్యులతో శ్రీ అతుల్య ఘోష్‌కు పూర్తి మెజారిటీ కలదని అనుకుంటున్నారు.

అతుల్యఘోష్‌కు సభ్యత్వం సమస్య

పశ్చిమ బెంగాల్ పి. సి. సి. ఎట్టి సూచన చేయలేదట

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 7— కాంగ్రెసు కొత్త వర్కింగ్ కమిటీలో శ్రీ అతుల్యఘోష్‌ను చేర్చుకొనాలని కోరుతూ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ ఒక తీర్మానాన్ని అమోదించినప్పటికీ వచ్చిన వార్తలను పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు ప్రతాప్‌చంద్రచందరు వెడు ఖండించారు.

కాంగ్రెసు మహాసభకు హాజరుకావడానికి వచ్చిన సందర్భంలో శ్రీ అతుల్యఘోష్ మాట్లాడుతూ, ఈసమస్యనుగురించి చర్చించడానికి పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశం జరగలేదని అన్నారు.

సంస్థకు అతుల్యఘోష్ చేసిన సేవను, త్యాగాలను పరిగణనలో తీసుకోవలసిందని కాంగ్రెసు అధ్యక్షుడైన శ్రీ చందర్ అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థ, ప్రభుత్వాల మధ్య సయోధ్య

శ్రీ నిజలింగప్ప ప్రశంస

లాల్‌బహదూర్ నగర్, జనవరి 7—

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు సంస్థ, శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన గల ప్రభుత్వం అన్యోన్యంగా పనిచేస్తున్నవని కాంగ్రెసు నూతన అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు తన అభినందనలు తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ

నేడు అయిదుగురు ప్రమాణస్వీకారం చేయగలరట

లక్నో, జనవరి 7— ఉత్తర ప్రదేశ్‌లో చరణ్ సింగ్ మంత్రివర్గంలో రేపు ముగ్గురు మంత్రులు, ఇద్దరు ఉప మంత్రులు చేరనున్నట్టు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

వీరు రేపు ఉదయం రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేస్తారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు రాజీనామా చేసిందువల్ల ఏర్పడిన ఖాళీలలో వారిని నియమించారు.

కొత్త మంత్రుల పేర్లు వెంటనే తెలియరానప్పటికీ, వారిలో ఒకరు మైనారిటి వర్గానికి చెందిన వ్యక్తి కాగలరని ఆ వర్గాల వారు చెప్పారు. శ్రీ అక్బర్ అలీ (స్వతంత్ర) రాజీనామా చేసినప్పటి నుంచి మైనారిటి వర్గానికి ప్రాతినిధ్యం లేదు.

శ్రీ అలీ తిరిగి మంత్రివర్గంలో చేరవచ్చునని ఇక్కడ వదంతులు వ్యాపించినవి.

కేరళలో జరుగనున్న మునిసిపల్ ఎన్నికలలో పోటీచేసే ఏమిత్తం ప్రాంతీయ ప్రాతిపదికపై వర్గవాదాలు చేసికొనడానికి భారత జాతీయ కాంగ్రెసు సంసిద్ధత ప్రకటించినందుకు కేరళ తిరుగుబాటు కాంగ్రెసు హర్షం వెలిబుచ్చింది.

అగ్రిస్‌లాండ్స్ గెస్ట్‌హౌసులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ నిజలింగప్ప ప్రకటించినట్టు. డాక్టర్ వట్టాలి సీతారామయ్య మొదలగు మహా నాయకుల నాయకత్వాన రాష్ట్రంలో కాంగ్రెసు వహించిన చారిత్రాత్మక పాత్రను వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో గల ఓకేశ సహకార సంఘాలను వరిగా వినియోగించుకొంటే, దేశంలో ఆంధ్ర గొప్ప రాష్ట్రంలో ఒకటి కాగలదని ఆయన అన్నారు.

మూడు దశాబ్దాల అల్ప వ్యవధిలోనే కాంగ్రెసు మహాసభను అత్యంత శోభాయమానంగా ఏర్పాటుచేసిన ప్రదేశ్ కాంగ్రెసును ఆయన ప్రశంసించారు.

అనధికార తీర్మానాలపై చర్చ

కొత్త వర్కింగ్ కమిటి పరిశీలించే అవకాశం

లాల్‌బహదూర్ నగర్, జనవరి 7 — కాంగ్రెసుమహాసభలో చర్చకురానున్న అనధికార తీర్మానాలను ఇప్పుడు కొత్త కార్యవర్గం మాత్రమే పరిశీలించే అవకాశం కనపడుతున్నది.

నేటి వర్కింగ్‌కమిటి సమావేశం తర్వాత పార్టీ ప్రధాన కార్యదర్శి పాదక్ అలీ విలేకరులతో మాటాడుతూ, మహాసభలో అనధికార తీర్మానాలను చర్చించడంలో పార్టీ నియమావళికి సంబంధించిన చిక్కులను లేవనెత్తినట్టు తెలియజేశారు.

కాంగ్రెసు నియమావళి ప్రకారం ఈ తీర్మానాలను ఎ. ఐ. సి. సి. సమావేశంలోనేగాని, మహాసభలో చర్చించరాదు.

భారత ప్రభుత్వం బహిష్కరించిన పాక్ దౌత్యోద్యోగి

—అయుబుం—

ఫిరోజ్‌పూర్ పయనం

న్యూఢిల్లీ, జనవరి 7—పాకిస్తాన్ హైకమిషన్ కౌన్సిలర్ శ్రీ ఎం. ఎం. అహమ్మద్ పాకిస్తాన్ వెళుతూ నేటి ఉదయం ఇక్కడ నుంచి ఫిరోజ్‌పూర్ వెళ్ళారు.

గూఢచారి కార్యకలాపాలలో పాల్గొంటున్నందుకు ఆయనను భారత ప్రభుత్వం బహిష్కరించింది.

ఢాకాలోని భారతీయ దౌత్యోద్యోగి ఓర్పూ స్వదేశం రాక

కలకత్తా, జనవరి 7—పాకిస్తాన్ ప్రభుత్వం బహిష్కరించిన ఢాకాలోని భారత హైకమిషన్ ప్రథమ కార్యదర్శి 24 పరగణాల జిల్లాకు హరిదాస్‌పూర్‌గుండా నేటి సాయంత్రం భారత భూభాగంలోకి ప్రవేశించినట్లు అధికార వర్గాలవారు చెప్పారు.

ఓర్పూను పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న రాత్రి దేశంనుండి వెళ్ళవలసిందిగా ఆదేశించింది.

భారతీయ దౌత్యోద్యోగికి హరిదాస్‌పూర్ గస్తీ కేంద్రం వద్ద ప్రభుత్వోద్యోగులు స్వాగతం చెప్పారు.

కాంగ్రెసునుంచి పంజాబ్ మాజీ ఎం. ఎల్. ఎ. రాజీనామా

మరి మూడు వందలమంది కార్యకర్తలతో సహా

అమృతసర్, జనవరి 7—పంజాబ్ అసెంబ్లీ మాజీ కాంగ్రెసు సభ్యుడు శ్రీ నారాయణ్‌సింగ్ సహరాత్‌పురి నేడు కాంగ్రెసు, మరి మూడువందలమంది కాంగ్రెసు కార్యకర్తలు అమృతసర్ జిల్లా కాంగ్రెసు సంఘానికిచెందిన 25 వేలమంది ప్రాథమిక సభ్యులు కాంగ్రెసు వార్డు నుంచి రాజీనామా చేసినట్టు ప్రకటించారు.

ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీసహరాత్‌పురి కాంగ్రెసు "ప్రజాస్వామిక వ్యతిరేక, జాతీయ వ్యతిరేక, అధికార దాహంతో కూడిన రాజకీయవాదుల సంస్థ"గా అభివర్ణించారు.

తన భావి కార్యావరణను గురించి నిర్ణయించడానికి సీనియర్ సహచరులతో కూడిన అయిదుగురు సభ్యుల సంఘాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన ప్రకటించారు.

మొత్తం దేశానికి సమర్థవంతమైన విద్యాదానం అయిదవ ప్రణాళికాంతానికి పూర్తికాగలదని కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు సూచించారు.

"దేశ వ్యవహారాలలో యువకులు మరింతగా చొరవ తీసుకోవాలి"

—ఇందిర, నిజలింగప్పల ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 7—

దేశ వ్యవహారాలలో యువకులు మరింతగా చొరవ తీసుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్నికైన శ్రీ నిజలింగప్ప నేడు యువకులకు విజ్ఞప్తి చేశారు.

వీరిరువురూ ఇక్కడ బహిరంగ కార్యక్రమాలలో పాల్గొనడం ఇదే ప్రథమం.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు సదస్సును ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేస్తూ, యువకులు తమ కాలాన్ని ఆందోళనలు జరపడం ద్వారా వృథా చేసుకోకుండా, కలిసిన అవకాశాలను సద్వినియోగం చేసుకొనాలని ఉద్బోధించారు.

రానున్న రెండు, మూడేళ్ళలో యువకులు గొప్ప కృషి చేయవలసి వున్నదని ఆమె అన్నారు.

శ్రీ నిజలింగప్ప ప్రసంగం

ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ, ప్రజల జీవన వ్యవస్థను మార్చడానికి యువకులు సమాయత్తం కావాలని ఉద్బోధించారు.

పంచ విద్రోహ శక్తులు కొంతమంది యువకులలో ఇప్పటికాలను రెచ్చగొడుతున్నాయని ఆయన హెచ్చరించారు.

దారిద్ర్యం, నిరుద్యోగ సమస్య, నిరక్షరాస్యత వంటి సవాళ్ళను నిర్మాణాత్మక కృషిద్వారా యువకులు ఎదుర్కొనాలని శ్రీ నిజలింగప్ప సూచించారు.

ముందుగా హిందీలో ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని తర్వాత ఇంగ్లీషులో తన ప్రసంగాన్ని కొనసాగించారు.

దేశం ఈనాడు పెక్కు సవాళ్ళను ఎదుర్కొంటున్నదని, ఇవి అభివృద్ధి చెందుతున్న దేశంలో సహజమని ప్రధాని అన్నారు. ప్రతి మార్పు కొన్ని కష్టాలతో కూడుకొన్నట్టిదని ఆమె చెప్పారు.

యువకుల సమస్యలు

యువకుల సమస్యలను కాంగ్రెసు పార్టీ పూర్తిగా గుర్తించినదని, విద్యాభివృద్ధి జరుగుతున్నప్పటికి నిరుద్యోగ సమస్య పెరుగుతున్నదని శ్రీమతి గాంధి అన్నారు.

విద్యాభివృద్ధితో సమానంగా ఉద్యోగావకాశాలు పెరగడం లేదని ఆమె అన్నారు.

అసమానతలవల్ల యువకులలో నిరాశా నిస్పృహలు ప్రబలుతున్నవని, అందువల్ల జాతీయ్యాలను తొలగించడానికి యువకులు జాతీయస్థాయిలో కృషి చేయాలని ప్రధాని ఉద్బోధించారు.

దేశసేవలో యువకులకు అవకాశాలు కల్పించాలన్న సూచనను గురించి ప్రస్తావిస్తూ, అవకాశాలు ఒకరు ఇచ్చేవి కావని, వాటిని సృష్టించుకోవాలని ప్రధాని ఉద్ఘాటించారు.

ఇది వారి కనిని ఎంత సమర్థంగా చేయగలం అన్న విషయంపై ఆధారపడి వున్నదని ఆమె అన్నారు.

శాసనం చేసినంత మాత్రం ద్వారా గాని, ఆందోళన జరపడంద్వారాగాని అవకాశాలు లభ్యంకావోవని, ఇవి బలహీనతకు చిహ్నమని, వ్యవస్థగా పనిచేయగలవారే అల్లర్లకు ఒడిగడుతుంటారని ప్రధాని అన్నారు.

ఒకవైపున నిరుద్యోగ సమస్య వుండగా, మరొక వైపున కొన్ని నిర్దిష్టమైన ఉద్యోగాలకు ఎగిసే కీడ్ పొందినవారు రావడం లేదని ప్రధాని అన్నారు.

ఈ సందర్భంలో విద్యా వ్యవస్థనే ప్రభుత్వం జాగరూకతతో పరిశీలించవలసి వుంటుందని ప్రధాని అన్నారు.

యువకులు తమనిర్మాణ దేశ సమైక్యాన్ని పెంపొందించడానికి ఉపయోగించాలని ఆమె అన్నారు. దేశ సమైక్యానికి హాని కలిగితే, దేశం పురోగమించజాలదని శ్రీమతి ఇందిరా గాంధి హెచ్చరించారు.

భావ కాపీయంది మరే ఇతర సమస్య కాపీయంది దేశం మొత్తం ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని పరిశీలించాలని ప్రధాని అన్నారు.

సూవెనీర్ విడుదల

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సూవెనీరు విడుదల చేస్తూ దేశ వ్యవహారాలపై ఎక్కువ ఆసక్తి చూపాలని ఉద్బోధించారు.

సదస్సు ప్రారంభంలో యువజన కాంగ్రెసు కన్వీనర్ శ్రీ జైపాల్ రెడ్డి నాయకులకు స్వాగతం చెప్పారు.

పార్టీ, ప్రభుత్వాలలో ఏది ఎక్కువ?

లాల్‌బహదూర్ నగర్, జనవరి 7— పదవులు అత్యున్నతాధికారాలు కలవా లేక ప్రభుత్వంచేస్తుచేరంలో పని చేయవలసిందేనా?

భారత జాతీయకాంగ్రెసు 71వ మహాసభకు దేశం అన్నిప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన ప్రతినిధులలో చాలా మందిని ఈ ప్రశ్న ఆందోళన పరుస్తున్నది.

కాంగ్రెసు తీర్మానాలను పెక్కింటిని ప్రభుత్వం అమలుజరపలేదనే అసంతృప్తివల్ల ఈ ఆందోళన కలగుతున్నది.

గతంలో పార్టీ ఎక్కువగా చెప్పుతూ వచ్చిన పొషణిస్తు విధానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుజరిపిన తమ అధికార విధానాలలో ఇంకా చేపట్టడం జరగలేదని ప్రతినిధులు భావిస్తున్నారు.

గత జనరల్ ఎన్నికలలోలోల్పోయిన పరపతిని తిరిగి సంపాదించి, కాంగ్రెసు మనగలగాలంటే, కేంద్రంలోను రాష్ట్రాలలోను ప్రభుత్వ విధానాలపై పార్టీ అజమాయిషీ, అదేశం అధికంగావుండాలని కొందరు ప్రతినిధులు అంటున్నారు.

పార్టీ విధానాలు, కార్యక్రమాలు నిర్ణీత వ్యవధిలో అమలుజరిగేటట్టు హామీ నివ్వవలసిన సమయం అసన్నమయినదని కొందరు అంటున్నారు.

కాంగ్రెసు శాసనసభా పార్టీలు సంస్థ విధానాల మధ్య సమన్వయపూర్వకమైన సంబంధాలు నెలకొని వుండడం అవసరమని కూడా భావించడం జరిగింది.

కాంగ్రెసు అధికారంలోవున్న రాష్ట్రాలలో సి. ఎ. సి. ఎ. లు, శాసనసభాపక్షాలు పార్టీ విధానాల అమలులో అభివృద్ధిని పరిశీలించడానికి నెలకు ఒకసారి సమావేశం కావాలని కొందరు ప్రతినిధులు సూచించారు.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధిష్ఠానవర్గం, శాసన సభ్యుల మధ్య మరింత సమన్వయ సంబంధాలు నెలకొల్పడంలో కాంగ్రెసు కొత్త అధ్యక్షుడు పూనుకోవాలని కూడా వివరించారు.

పంచ్ పునాది పటిష్టం చేయడానికి ప్రగతిశీల ఆర్థిక విధానాలను అమలుపరచవలసి వుంటుందని, అమలుజరపాలని యువకవర్గం మంచి ఎక్కువ ఒత్తిడి వస్తున్నది.

పార్టీ విధానాలను సమర్థంగా అమలుజరపకుండా పంచ్‌ను ఎంత పటిష్టం చేసినా అంతగా ప్రయోజనకారి కాలేదని కూడా భావించబడింది.

పెక్కు కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వాలు కుప్పకూలిపోతున్న దృష్ట్యా, కాంగ్రెసు నిర్మాణాత్మకమైన, పటిష్టమైన కార్యక్రమాలను కొనిరావాలని పెక్కుమంది సీనియర్ నాయకులు భావిస్తున్నారు.

ఆర్థిక విధానాలపై ఇది వరలో చేసిన తీర్మానాలను కాంగ్రెసు ప్రభుత్వాలు ఎంతవరకు అమలు జరిపినవో పరిశీలించే సమస్యను కొత్త అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చేపట్టినట్టు తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో 24 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7— ప్రధాని ఇందిరాగాంధి సమాన్రశయం నుంచి రాజ్‌భవన్‌కు వెళ్ళే మార్గంలో లకడీకాపూల్ వద్ద ప్రతిపక్షంవారు సిల్బెండాల ప్రదర్శన జరిపిన సందర్భంలో పోలీసులు 24 మందిని అరెస్టు చేశారు.

నవ వధువువలె సజ్జితమైన ఆంధ్ర రాజధాని

హైదరాబాద్, జనవరి 7— కేంద్ర పర్యటనపై ఒకప్పుడు తిరుగుబాటు ప్రయత్నం జరిగిన హైదరాబాద్ నగరం నేడు ఆంధ్రవధూటివలె సాంప్రదాయిక వస్త్రధారిణి అలంకరించుకొని జాతీయ కాంగ్రెసు నాయకులకు స్వాగతం యిచ్చింది.

రోజురోజుకు దిగజారుతున్న కాంగ్రెసు పరిస్థితిని మెరుగుపరచడానికి దోహదం చేసే చర్యలను గురించి పరిశీలించేందుకు వస్తున్న కాంగ్రెసు అగ్రనాయకులకు నేడు హైదరాబాద్ నగరంలో హృదయపూర్వక స్వాగతం లభించింది.

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ నిజలింగప్పకు నేడు లభించిన అపూర్వ స్వాగతం, లోగడి అత్యున్నత పదవిలో కాంగ్రెసు వున్నప్పటి రోజులను గుర్తుకు తెచ్చింది.

దక్షిణ భారత దేశంలో వున్న రెండు కాంగ్రెసు ప్రభుత్వాలలో ఆంధ్ర ఒకటి. ఇక్కడ భాషా వివాద తాడ్యం లేదు.

శ్రీ నిజలింగప్ప సమాలోచనలు

ఊరేగింపు అనంతరం శ్రీ నిజలింగప్ప తన కాంగ్రెసు అగ్రనాయకులతో సమాలోచనలు ప్రారంభించారు. కాంగ్రెసు మహాసభ తొలి దశ దాటిన తరువాత నేడు ప్రారంభమైంది.

శ్రీ ఎ. కె. గోపాలన్

కొచ్చిన్, జనవరి 7— మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కేరళరాష్ట్ర కమిటి నిన్న కార్యదర్శిగా శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నిన్నటి కార్యదర్శి శ్రీ పి. హెచ్. కన్నన్ పార్టీ సహాయ కార్యదర్శిగా వుంటారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఉపస్థిత సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

శ్రీ ఎ. కె. గోపాలన్

కొచ్చిన్, జనవరి 7— మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కేరళరాష్ట్ర కమిటి నిన్న కార్యదర్శిగా శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నిన్నటి కార్యదర్శి శ్రీ పి. హెచ్. కన్నన్ పార్టీ సహాయ కార్యదర్శిగా వుంటారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఉపస్థిత సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది

హైదరాబాద్‌లో కాంగ్రెసు వలంటీర్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న శ్రీ నిజలింగప్ప

అబ్దుల్లా విడుదలతో తిరిగి సందిగ్ధ స్థితి

జనసంఘ్ అధ్యక్షుడు ఉపాధ్యాయ ప్రకటన

కాశ్మీర్ ప్రతిపత్తిలో ఎట్టిమార్పులను సహించబోమని హెచ్చరిక

పూనా, జనవరి 7— షేక్ అబ్దుల్లాను డిటెన్షన్‌నుంచి విడుదల చేయడంతో జమ్మూ-కాశ్మీర్ భవిష్యత్తుకు సంబంధించి అనిశ్చిత వాతావరణ పరిస్థితి మరొకసారి ప్రబలమవుతున్నట్టు జనసంఘ అధ్యక్షుడు శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ అన్నారు.

ఇండియా ప్రభుత్వం కాశ్మీర్ విధానంలో ఎటి మార్పులేదని అయితే ఆ విధానానికి లోబడి అనేక మార్పులకు అవకాశం ఉన్నట్టు స్వధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటన విచారకరమైనదని అయిన అన్నారు.

కాశ్మీరి పట్ల ఇండియా అనుసరించే విధానంలో ఇట అస్పష్టత మూలంగానే దాని భవిష్యత్తు పట్ల అనిశ్చిత పరిస్థితి ఏర్పడిందని అయిన అన్నారు.

కాశ్మీర్ రాజ్యాంగ పరిస్థితికి సంబంధించి ఎటో మార్పు చేయడానికి అవకాశ ముందనే అనుమానం ప్రధాని ప్రకటనను బట్టి కలుగుతున్నదని అయిన అన్నారు.

కాశ్మీర్ రాజ్యాంగ పరిస్థితిలో ఎట్టి మార్పులను తలపెట్టినా కాము సహించబోమని జనసంఘం నాయకుడు హెచ్చరించారు.

జమ్మూ-కాశ్మీర్ ప్రతుకాన్ని ఉపక్షించి ప్రధాని షేక్ అబ్దుల్లాతో సంప్రతించడం జరిపడం రాజకీయంగా అవాంఛనీయమని. ముఖ్యంగా సాంకేతిక ప్రతిక్రియాన్ని కాను గుర్తించడలేనని షేక్ ప్రకటించిన సందర్భంలో అది మరీ అవాంఛనీయమని శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

ప్రెసిడెంట్ టిటో కాబూల్ పయనం

బెల్‌గ్రేడ్, జనవరి 7— యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో పతి పమేతంగా నిన్న రాత్రి ఇక్కడనుంచి కాబూల్ వెళ్ళారు.

ఆయన అఫాను అసియన్, ఆఫ్రికన్ దేశాలలో నెలరోజులాంటు జరుపనున్న పర్యటనలో అఫ్ఘనిస్తాన్ సందర్శన ప్రథమ మట్టం.

రాజు మహమ్మద్ జాహిర్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని మార్షల్ టిటో అఫ్ఘనిస్తానను ప్రత్యేకముగా సందర్శిస్తున్నారు.

ముర్రార్జి దేశాయ్‌తో అబ్దుల్లా భేటీ

న్యూఢిల్లీ, జనవరి 7— షేక్ అబ్దుల్లా నేడు ఉపప్రధాని మొరార్జి దేశాయ్‌తో 4 నిమిషాలపాటు సమావేశం జరిపారు.

తమ సమావేశం కేవలం మర్యాదపూర్వకమైనదని కాము ప్రత్యేకమైన అంశాలపై చర్చలు జరపలేదని షేక్ అబ్దుల్లా విలేకరులకు చెప్పారు.

వర్గీకృత ప్రకటన

ప్రకటన

రూ 20/- వెలగల వాయిదా వద్దపై జీడీస్ & కెంట్స్ రోమర్, సాండక్ రిస్టు వాచీలు 25 జ్యూయల్స్, క్యాలెండరు, అదనికమైన రిజైన, వాటర్‌ప్రూఫ్ రూ 175/- ధర గలవి దొరకును. మీ అరచేతిలో రిజర్వు చేయబడింది. Tajco(Aj-44)P.Box 1388 DELHI-6

ఇండియాకు పాకిస్తాన్ విరసన

న్యూఢిల్లీ, జనవరి 7— తమ దౌత్య కార్యాలయానికి చెందిన ప్రథమ కార్యదర్శిని బహిష్కరించడం "ప్రతికార చర్యగా" పాకిస్తాన్ హైకమిషనర్ నిన్న రాత్రి ఇండియా ప్రభుత్వానికి అందజేసిన విరసన పత్రంలో ఆరోపించారు.

శ్రీ అహమ్మద్‌పై చేసిన ఆరోపణలు నిరాధారమని కల్పితమని ఆ పత్రంలో పాకిస్తాన్ పేర్కొన్నది.

అమెరికాచే సర్వేయర్ -7 రోదసినౌక ప్రయోగం

కేప్ కెనెడీ, జనవరి 7— ఉంద్రమండలం వద్ద పూర్వోత్తరాలను తెలుసుకునే నిమిత్తం అమెరికా నేడు సర్వేయర్-7 రోదసీ నౌకను విజయవంతంగా ప్రయోగించింది.

ఉంద్రమండలానికి అమెరికా పంపిన మానవ రహితమైన రోదసీ నౌకలో ఇదే చివరిది కాగలదు.

ఈ రోదసీ నౌకను ఉంద్రగోళంలోని పైకో బిలానికి ఉత్తరంగా నిమ్నోన్నతమైన పరంతి ప్రాంతంలో సురక్షితంగా దింపడం శాస్త్రజ్ఞుల ఆశయం.

కేప్ కెనెడీ స్థావరం నుంచి అట్లాస్-సెంటార్ రాకెట్ సహాయంతో ఈ కొత్త రోదసీ నౌకను ప్రయోగించారు. అది గమ్యాన్ని చేరడానికి 2 44, 360 మైళ్ళు ప్రయాణం చేయవలసి వున్నది.

ఈ రోదసీ నౌక తొలి పథం యాత్ర జయప్రదమైనట్లు జాతీయ రోదసీ పరిశోధన సంస్థ ప్రకటించి తెలియజేశారు.

సారనాథ్‌కు సిక్కిం ఛోగ్యాల్ ఆగమనం

వారణాసి, జనవరి 7— ఇక్కడి అయిదు మైళ్ళ దూరంలో వున్న సారనాథ్ బౌద్ధక్షేత్రాన్ని సందర్శించడానికి సిక్కిం ఛోగ్యాల్ శ్రీ పాల్డెన్ థోండప్ నామ్‌గ్యాల్ కలకత్తా నుంచి నేడిక్కడకు విమానంలో వచ్చారు. ఆయన ఇక్కడ ఒకరోజు వుంటారు.

ఈ సందర్భంలో సారనాథ్‌లో జరుగనున్న అఖిలభారత మహాబోధి సొసైటీ కార్యవర్గం సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తారు. అనంతరం బుద్ధగయకు వెళ్ళడానికి ఆయన పూజలు పథకాలు. తరువాత ఆయన సారనాథ్‌లోని కుతూహలకరమైన కొన్ని ప్రదేశాలను సందర్శిస్తారు.

బాబ్ హోప్ విమానాశ్రయంవద్ద మహాబోధి సొసైటి ప్రతినిధులు ఆయనకు స్వాగతం చెప్పారు. సారనాథ్‌లో పలువురు విజిటర్లు, ప్రముఖ పౌరులు ఆయనకు స్వాగతం ఇచ్చారు.

గాంగ్‌టక్‌లో గురుగోవిందసింగ్ జన్మదినోత్సవం

గాంగ్‌టక్, జనవరి 7— గురుగోవిందసింగ్ జన్మదినోత్సవం నేడిక్కడ జరుపబడింది. రంగబో ప్రాంతంలో కూడా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వేడుక జరుపబడింది.

ఈ ఉత్సవాలలో పాల్గొన్న ప్రముఖులలో పిక్కిం. భూటానులలో ని ఇండియా రాజకీయాధికారి శ్రీ ఎన్. బి. మేనన్ ఉన్నారు.

సహపంక్తిభోజనాలు, భక్తి గీతాలు కార్యక్రమంలో ప్రధాన భాగాలుగా ఉన్నాయి.



హైదరాబాదు కాంగ్రెసు మహాసభలకు స్పెషల్ రైలులో వెడుతున్న శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్ గర్లకు చీరాల స్టేషన్‌లో మునిసిపల్ చైర్మన్ శ్రీ వి. నాగేశ్వరరావు స్వాగతమిచ్చినప్పటి దృశ్యం

ద్రవ్యోల్బణం పల్లె ఆర్థిక అస్థిత స్థితి

— కాంగ్రెసు కార్యదర్శుల వివరణ

హైదరాబాద్, జనవరి 6— ఈ ఆర్థికరంగంలో వచ్చిన మార్పు లన్నిటిలోను ఎక్కువ ఆందోళన కలిగించిన విషయం ద్రవ్యోల్బణ పరిస్థితులేనని కాంగ్రెసు మహాసభల ముందుంచిన నివేదికలో పార్టీ కార్యదర్శులు శ్రీ మణియన్, శ్రీ సాదిక్ అలీలు స్పష్టంచేశారు.

ద్రవ్యోల్బణ విధానాన్ని ఎదుర్కొనవలసిన బడ్జెటు విధానం లోపించిందని వారు అభిప్రాయపడ్డారు. 1967-31 తో అంతమైన సంవత్సరంలో ద్రవ్యోల్బణ విధానాలకు విరుద్ధంగా 19 కోట్ల మాత్రమే ఋణాన్ని అందజేసింది. కాని అంతకు క్రితం సంవత్సరం అది 404 కోట్ల ఋణాన్ని అందజేసింది.

గత పంచవర్షప్రణాళికలనుంచి మనం నేర్చుకున్న ప్రధానమైన గుణపాఠాలు రెండు ఉన్నాయని వారు తమ నివేదికలో తెలియజేశారు. (1) సాధ్యమైనంత త్వరలో ఆహారధాన్యాలలోను, అత్యవసరమైన ముడి పదార్థాలలోను, దేశం స్వయం సమృద్ధి స్థితిని చేరుకోవాలి. (2) పారిశ్రామిక రంగంలో అత్మనిర్భరతను సాధించడానికి దేశం తన శక్తియుక్తులను వినియోగించాలి.

నివేదికలో మన ఎగుమతులు పోటీ నిమిత్తకోసంవలే లక్ష్యంతో మనం రూపాయ విలువను తగ్గించామని అయితే తరువాత జరిగిన సంఘటనలనుబట్టి ఆ చర్య నివారదగ్రస్తమైన కీలకంగా పరిణమించినదని వారు అన్నారు. ఆశించిన ఫలితాలను సాధించడం అంతతేలికైన విషయంకాదని కనుగొనగలిగినదని అయిన అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా అంతర్జాతీయ కంపెనీలో పోల్చినప్పుడు రూపాయి విలువ తీవ్రంగా పరిపోతున్నదని, కృత్రిమంగా కలిగిన ఏదేశ మూడక రేటు మన ఎగుమతులకు ప్రతిబంధకంగా తయారైందని వారు పేర్కొన్నారు.

ఆహారధాన్యాలతో పాటు అనేక వ్యవసాయోత్పత్తుల ధరలు పెరిగినందున తయారు చేయబడిన వస్తువుల ధరలు కూడా పెరిగాయని వారు తెలియజేశారు. ముడి సరకులు, వేతనాలు పెరగడం కూడా ఇందుకు ఒక కారణమని వారు తమ నివేదికలో పేర్కొన్నారు. రూపాయి విలువ తగ్గింపు కారణంగా విదేశాలనుంచి దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు కూడ పెరిగిపోయాయని వారు అన్నారు.

ఉక్కు ఉత్పత్తి గత సంవత్సరం కంటే పెరగలేదని. రైళ్ళెంజిన్లు, ఉక్కు కర్మాగారాల నుంచి గిరాకి లేకపోవడం వల్ల ఉత్పత్తి కూడా యథాస్థితిలో నే ఉన్నదని వారు తమ నివేదికలో తెలియ జేశారు. పారిశ్రామిక ఉత్పత్తులు మొత్తం మీద కొద్దిగా పెరిగినట్టు వారు అన్నారు.

మత కలహాలు

దేశంలో అక్కడక్కడ చెలరేగిన మత కల్లోలం దేశ రాజకీయ స్థిరత్వానికి ఏర్పడిన దుర్గతి అని దీనికి సరైన మందు ఇంకా కనుగొనలేదని శ్రీయుతులు మణియన్, సాదిక్ అలీలు తమ నివేదికలో తెల్పారు.

దేశంలో ఏ పార్టీ కూడా మత కల్లోలాలను ప్రోత్సహించకుండా చూసే బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదని వారు అన్నారు. దేశంలో ఎక్కడో ఒకచోట ఒక అల్ప సమస్యను పురస్కరించుకొని చెలరేగిన మత కల్లోలం పల్వారంగా ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించి ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించుతున్నదని వారు తమ నివేదికలో పేర్కొన్నారు.

స్వరాజ్యం రాకముందు మత కల్లోలాలు ఎప్పుడు సంభవించినా, అక్కడి సంభవం చిన్న అందుకు మనం విదేశ ప్రభుత్వాన్ని తప్పుపట్టేవాళ్ళమని. కాని ఇప్పుడు అందుకు మనమే బాధ్యులమని వారు అన్నారు.

మతకల్లోలాలు ప్రజాస్వామిక ప్రాథమిక సూత్రాలకు విరుద్ధమైగాక భారతీయ సంస్కృతికి పూర్తిగా వ్యతిరేకమని వారు అన్నారు.

కార్మిక వివాదాలు

బంధువు భూముల నుంచి శ్రమదారులను తొలగించడంలో హింసాత్మకతను వినియోగించరాదని కేరళ ప్రభుత్వం సూచించినట్టు తిరువేంద్రంవార్త

అడన్ అబాబాలో హంఫ్రీకి వ్యతిరేకంగా ప్రదర్శన

అడిస్ అబాబా, జనవరి 7— విద్యార్థి ప్రదర్శకులు అమెరికా ఉపాధ్యక్షులు హ్యూబర్ హంఫ్రీ అడిస్ అబాబా ఎత్తిపోయాలని సందర్శన కార్యక్రమాన్ని రద్దు చేసుకొనే విధంగా చేశారు.

అనేక వందలమంది విద్యార్థులు విశ్వవిద్యాలయం ఆవరణలో నియమాన్ని యుద్ధ వ్యతిరేక పోస్టర్లతో ఊరేగింపు జరిపి ప్రెసిడెంట్ జాన్సన్ గడ్డిబొమ్మను తగులబెట్టారు.

విద్యార్థి ప్రదర్శకులు రాజధాని నగరం లోకి ప్రవేశించకుండా నివారించడానికి పైకలమను పంపవలసి వచ్చింది.

కాంగోలో కిన్‌షాసాలో కూడా అమెరికా ఉపాధ్యక్షుని కారుపై విద్యార్థి ప్రదర్శకులు రాళ్ళు విసిరారు.

ఎమెనెలో తీవ్రసంఘర్షణలు

200 మంది మరణం

ఏడెన్, జనవరి 7— ఎమెన్ రిపబ్లిక్ సేనలకు, శ్వేత జాతీయులైన కిరాయి సైనికుల వాయువ్యాన్ రాయలిస్టులకుమధ్య ఇటీవల జరిగిన రెండు కీలక సంఘర్షణలో దాదాపు 200 మంది మరణించినట్టు విన్న పానా రేడియో వెల్లడించింది.

రహదారుల విస్తరణకు పాల్పడినందుకు 16 మందిని విచారణ జరిపి, ఉరి తీసినట్టు కూడా రేడియో ప్రకటించింది.

ఈ సంఘర్షణలుగాని, ఉరితీతల అమలుగాని ఎప్పుడు జరిగినదీ రేడియో తెలియజేయలేదు. రిపబ్లికన్ సేనల నష్టాల గురించి కూడా రేడియో పేర్కొనలేదు. కాని తూర్పు ఎమెన్‌లో చలరేగిన ఒక సంఘర్షణలో రిపబ్లికన్‌లకు మాత్రం ఎట్టి నష్టం కలుగకుండా 150 మంది రాయలిస్టులు మరణించినట్టు అది ప్రకటించింది.

సిమ్లాలో దట్టంగా హిమపాతం

కొన్ని చోట్ల మూడు అడుగుల మందం కురిసిన స్థితి

సిమ్లా, జనవరి 7— హిమాచల్ ప్రదేశ్‌లోని పర్వత ప్రాంతంలో నిన్న దట్టంగా మంచుపడింది.

నిన్న ఉదయంనుంచి ప్రారంభమైనహిమపాతం సాయంత్రం వరకు రెండు అడుగుల మందం పేరుకున్నది. మాష్రోబా, కుఫ్రి, సరికండలలో మూడు అడుగుల మందం మంచుపడింది.

హిమపాతం అధికంగా వున్న కారణంగా హిందుస్తాన్ టిబెట్ రోడ్డుపై కలాటాపాని, జంగా సిలాలకు మోటారు శకటాల రాకపోకలు అవరోధమయినవి.

ప్రధాని ఇందిర ఒరిస్సా పర్యటన

భువనేశ్వర్, జనవరి 7— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జనవరి 16 వ తేదీన ఒరిస్సాను సందర్శించనున్నట్టు నేడిక్కడ తెలియచ్చింది. ప్రధాని ఒరిస్సా పర్యటన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్నది.

ఢిల్లీలో సమితి వాణిజ్యం, అభివృద్ధి సమావేశాలు

తమకు న్యాయం చేకూరాలని వర్ధమాన దేశాలు పట్టుపట్టగలవట

న్యూఢిల్లీ, జనవరి 7— ఫిబ్రవరి ఒక ఉన్నత తెలివ ఇక్కడ ప్రారంభంకానున్న సమితి వాణిజ్యం, అభివృద్ధి సమావేశాలలో ప్రపంచంలో వర్ధమాన దేశాలన్నీ తమ సామూహిక ఆర్థికాభివృద్ధికి దోహదంచేసే విధానాన్ని సమర్థించాలని అమోదించేయడానికి గట్టి కృషి చేయాలంటే తెలుస్తున్నది.

ఈ సమావేశం ఎనిమిది వారాలపాటు కొనసాగుతుంది.

అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు ప్రస్తుతం కొనసాగుతున్న వృద్ధి పరిణామాలు వర్ధమాన దేశాలకు చెందిన 100 కోట్లమంది ప్రజల స్థితిగతులు హీనస్థితిలో ఉన్నాయి వర్ధమాన దేశాల ఆర్థికాభివృద్ధి సమస్యలు దేశాల ఆర్థికాభివృద్ధి దామాషాలో జరగడం లేదు అందుచేత రెంటికి మధ్యనున్న వ్యత్యాసం పెరిగి పోతున్నది. ప్రపంచంలో ఉద్రిక్తతను లగ్గించడానికిగాని శాంతిని పరిరక్షించడానికిగాని ఈ పరిస్థితిదోహదకారి కాదని వర్ధమాన దేశాలు అనేకం భావిస్తున్నాయి.

సంపన్న దేశాల తలసరి ఆదాయం ప్రతి సంవత్సరం 60 డాలర్లకు పెరుగుతుంటే వర్ధమాన దేశాల తలసరి ఆదాయం రెండు డాలర్ల మేరకే పెరుగుతుంది.

వర్ధమాన దేశాల ఎగుమతులు 1953 లో 27 శాతం వుంటే 1966లో 19.3 శాతానికి తగ్గిపోయాయి. 1953-54 1965-66 మధ్య సంపన్న దేశాల ఎగుమతులు 65.0 కోట్లకు పెరిగాయి. పోలిస్తే దేశాల ఎగుమతులు 1000 కోట్లకు పెరిగాయి. కాని వర్ధమాన దేశాల ఎగుమతులు 300 కోట్లు మాత్రమే పెరిగాయి.

త్వరలో పంజాబ్‌కు ఆర్గురు కొత్త మంత్రులు

పాట్నా, జనవరి 7— పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ లక్ష్మణ్‌సింగ్‌గిల్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ తమ రాష్ట్రంలో త్వరలో నే కొత్తగా అయిదు లేక అయిదు మంత్రులను నియమించవచ్చునని తెలియజేశారు.

మాజీ ఉపమంత్రి శ్రీ టి. ఒ. సింగ్, మాజీ ఉపమంత్రి శ్రీ శివచంద్ర, సర్దార్ సింగర సింగ్ ఒక కుటుంబానికి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయగలరని ఆయన అన్నారు.

యునైటెడ్ ఫ్రంట్ నుంచి మరికొందరు సభ్యులు చీలిపోయి, జనతా పార్టీలో కొన్ని వారాలలోనే చేరవచ్చునని శ్రీ గిల్ అన్నారు.

కాంగ్రెస్ నాయకులకు స్వాగతం

(1 వ పేజీ తరువాయి)

హాళ్ళు అడుపులో పెట్టడంలో పోలీసులకు ఎంతో కష్టమయింది.

నాయకులకు మరింత దగ్గిరగావచ్చి వారిని చూడాలనే అభిలాషతో జనం ముందుకు త్రోసుకు వచ్చారు. హోమ్ గార్డ్స్, సేవాదళం వాలంటీర్లు ప్రజలను అదుపులో పెట్టడంలో విఫలమయారు.

గాంధి భవనం వద్ద శ్రీమతి రామపమ్మ బ్రహ్మానందరెడ్డి పూలమాలలను నాయకులకు సమర్పించారు.

కొన్ని ప్రాంతాలలో నాయకులపై గులాబీ పూలరేకులను కురిసించారు. పిల్లలు కాంగ్రెసు నాయకుల పట్ల తమ ప్రేమాభిమానాలను పూలమాలలు సమర్పించడం ద్వారా వ్యక్త పరచారు.

ప్రజల అభినందనలకు ముగ్ధులు నాయకులు మందహాస హస్తాలతో ప్రత్యభివాదాలు తెలిపారు.

"బ్యాంకులను జాతీయం చేయాలి" — శ్రీ మాలవీయ వాదం

లాల్ బహదూర్ నగర్, జనవరి 7— వాణిజ్య, వ్యాపారాలు, ప్రైవేటు బ్యాంకులు మొదలైన ఉత్పత్తి సాధనాలను జాతీయం చేయవలసిన అత్యవసరాధ్యత మన నాయకులమీద ఉన్నదని అట్టిబాధ్యత మనవారు విస్మరించరాదని కాంగ్రెసు వామపక్షం నాయకుడు శ్రీ కె. డి. మాలవీయ హెచ్చరించారు.

కాంగ్రెసు మహాసభల వందర్భంలో ప్రచురించబడిన నూనెపేరిట ఒక వ్యాసం వ్రాస్తూ అయిన పైవిధంగా అన్నారు. మన లక్ష్యం పోషణజనకమని చెబుతూ మనం కొని అలజడిని కాలాలను మనం తప్పుదారి పట్టించుకుమని అందుచేతనే నేడు అస్తవ్యస్త పరిస్థితి ఏర్పడిందని అయిన అన్నారు. కాబట్టి మనం ప్రజలను మభ్యపెట్టలేమని అయిన అన్నారు.

కాంగ్రెసు పార్టీ తన లక్ష్యాలను, ప్రజాస్వామ్య పోవిల్చిన కార్యక్రమాన్ని మరొకసారి నిర్వచించవలసి అయిన కోరారు. కాంగ్రెసు గమక అందుకు సిద్ధంగా లేకపోతే అది తనను తాను వంచుకుంటున్నదని అయిన అన్నారు.

గౌరవనీయులైన కాంగ్రెసు పార్టీ నాయకులు ఈ పనియాలను పట్టించుకోకుండా పాత పద్ధతులను పారాయణం చేస్తున్నందుకు శ్రీమాలవీయ విచారం వ్యక్తంచేశారు. పదేళ్ళపాటు జరిగిన ప్రయత్నం క్రింద మనం మనకార్యక్రమాలను కొనసాగించడంలేదని కేంద్ర ఆర్థిక మంత్రి ఇటీవల చేసిన ప్రకటన తనకు విస్మయం కలిగించిందని శ్రీ మాలవీయ అన్నారు. కళ్ళకు కనపడే సత్యాన్ని ఎలాకాదనగలమని అయిన ప్రశ్నించారు.

కాంగ్రెసువాదుల కర్తవ్యం

శ్రీ కామరాజ్ ఉద్బోధ

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 7. విచ్ఛిన్న కర దోరణులు జాతి సమైక్యతకు ప్రమాదకరంగా వున్నాయని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ కాంగ్రెసు వాదులను హెచ్చరించారు.

71 వ కాంగ్రెసు మహాసభల సందర్భంలో ముద్రిస్తున్న బోవిపీర్‌కు శ్రీ కామరాజ్ సందేశం పంపుతూ ఈ మహాసభ ప్రజలకు స్పష్టమైన మార్గాన్ని చూపించగలదని ఆశ భావాన్ని వ్యక్తపరిచారు.

మత తత్వం, ప్రాంతీయ దురభిమానం ప్రమాదకరమైనవి, వాటిని ప్రతిఘటించాలని శ్రీ కామరాజ్ ఉద్బోధించారు.

కాంగ్రెసువాదులు విభేదాలను విస్మరించి పనులను ఎదుర్కొనాలని అయిన అన్నారు.

దేశానికి కాంగ్రెసు సంస్థ సేవ అవసరమని మరొక ప్రత్యామ్నాయ సంస్థ దేశానికి అవసరత్వం వహించలేదనియనుకున్నాడు.

నైతిక కలుగుగల్గిన బోవలింగ స్థానానికు కాంగ్రెసు వాదులు కృషి చేయాలని ఆయన అన్నారు.

గౌరిబిదనూరులో నేత్రచికిత్స శిబిరం

హిందూపురం, జనవరి 7— ప్రముఖ రాష్ట్రగవర్నరు శ్రీ టి. సి. పాకర్ రెండవ తేదీన కోలారు జిల్లాకు చెందిన గౌరిబిదనూరు "ఆదార్య మహోన్నత పాఠశాల" ఆవరణంలో స్థానిక రోటరీక్లబ్ వారు వారం రోజులపాటు ఏర్పరచిన "ఉచిత నేత్ర" శస్త్రచికిత్సా శిబిరాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవసభకు శ్రీ ఎం. ఎ. శ్రీనివాస అయంగారి స్వాగతం పలికారు.

క్లబ్బు అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి శ్రేష్ఠిగవర్నరును ఇతర అతిథులను పుష్పమాలలతో సత్కరించి స్వాగతం చెప్పారు. పెద్దలు పంపిన సందేశాలను స్థానిక కాలేజి ప్రిన్సిపాల్, క్లబ్బు ఉపాధ్యక్షులు, శ్రీ భారద్వాజ్ చదివారు. ముదివాల్ ప్రెసిడెంటు శ్రీరామయ్య, శ్రేష్ఠి తాలూకా దేవరసిమెంటు బోర్డు ప్రెసిడెంటు శ్రీ వి. కృష్ణారావు గవర్నరుకు పనిలో సహకారాలను సమర్పించారు.

డాక్టరు మోడి తమ ప్రసంగంలో ఈ కార్యక్రమానికి పూనికవహించిన రోటరీ క్లబ్బు సభ్యులను అభినందించారు. గవర్నరు ప్రసంగిస్తూ "ఏ జన దేవాలయాలు పేదాలయాలు, రోటరీ సంస్థ సేవా సంస్థ అందులందరికీ మేలు కలిగించాలి. నేత్రదానం చేసిన వారినేమలు దేశంలో ఉన్నారు. నేత్రదాతలు ఎల్లప్పుడు పూజార్హులు డాక్టరు మోడి రోజుకు 785 అపరేషన్లు చేసిన ఘట్టాలు ఉన్నాయి. ఈ మహాదాశయం చేపట్టిన రోటరీక్లబ్బు సభ్యులను అభినందిస్తున్నాను" అన్నారు

తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ దివాకర్ "సంయమనంతో యువకులు ప్రజాసేవకు పూనుకోవాలి. సమస్యల పరిష్కరణకై త్రికరణశుద్ధితో ప్రయత్నించాలి. విద్యార్థులగా యువకులు దేశసేవకు పూనుకోవాలి." అన్నారు.

శిబిరం ప్రారంభోత్సవం రోజున డాక్టరు మోడి శ్రీ ఆదార్యపాఠశాలలో 140 మైనరు బుబోకాటరాక్టు కంటిపొరలో 70, మొత్తం 210 ఆపరేషన్లు చేశారు.

హైదరాబాద్‌లో నల్లజెండాల ప్రదర్శన

ప్రధాని రాక సందర్భంలో

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 7— పోలీసులు ముందుగా కనిపించిన సమాచారాన్ని దృష్టిలో పెట్టుకొన్నప్పటికి లక్డీకాపూల్ వద్ద ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రాజభవనంకు వెళ్ళేదారిలో ప్రతిపక్షాలవారు నల్లజెండాల ప్రదర్శన జరిపారు.

నల్లజెండాల ప్రదర్శన జరిగినప్పుడు ప్రధానితోపాటు ముఖ్యమంత్రి కూడా ఓపెన్ కారులో వున్నారు.

ఆ ప్రాంతంలో గుమికూడిన ప్రజలు భిన్న నినాదాలను చేశారు. "ఇందిరాగాంధి జిందాబాద్". "ప్రజాస్వామ్యాన్ని రక్షించగలం ఏకైక పక్షపాత కాంగ్రెసు ఒక్కటే" అని నినాదాలు చేయగా ప్రతిపక్షాలవారు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ నినాదాలు చేశారు దారి లను అడుపులో పెట్టడంలో ప్రభుత్వం విఫలమైనదని ప్రతిపక్షాలవారు నినాదాలు చేశారు.

ఎత్తిన బెంగాల్ మంత్రివర్గాన్ని రద్దు చేయడాన్ని విరసిస్తూ కూడ నినాదాలు చేశారు.

లాఠీ ఛార్జి

నల్లజెండాల ప్రదర్శన సందర్భంలో పోలీసులు లాఠీచార్జి చేశారు. లాఠీచార్జిలో అనేకమంది గాయపడ్డారు. పోలీసులు అనేకమందిని అరెస్టుచేసి వ్యాన్‌లలో తీసుకెళ్ళారు.

అరెస్టయినవారిలో కాసనసంఘటనపట్టుబడ్డ శ్రీ మక్కం మెహియుద్దీన్. కాసన నియోజకవర్గం నుంచి ఎన్నికల కార్పొరేటర్ సభ్యుడు శ్రీ ఒలాని ముదివాల కార్పొరేటర్ సభ్యుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామి, శ్రీ లక్ష్మీదాస్ కూడా వున్నారు.

ప్రధాని కారు రావడంతోనే ప్రతిపక్ష నాయకులకు కోపందు అకస్మాత్తుగా ముందుకు త్రోసుకు వచ్చారు. వారి జేబులలో దాచి వుంచిన నల్లజెండాలను తీసి ప్రదర్శన జరిపారు.

సిద్దిపేటలో సాహితీ వికాసమండలి

చతుర్థ వార్షికోత్సవం

సిద్దిపేట, జనవరి 7 — మెదక్ జిల్లా సిద్దిపేట సాహితీ వికాస మండలి చతుర్థ వార్షికోత్సవం ఇటీవల డాక్టరు దివాకర్ల వేంకటావధాని అధ్యక్షతన జరిగినది. కార్యక్రమం శ్రీ డి. గోపాలకృష్ణ ప్రార్థనతో ప్రారంభమైనది. మండలి అధ్యక్షులు శ్రీ వెమిగంటి నరసింహాచార్యులు సదస్యులకు స్వాగతం చెబుతూ సాహితీ వికాసమండలి చేస్తున్న కృషిని వివరించారు. శ్రీ కె. వి. రామచార్యులు ప్రముఖులు మంచి పద్యాన వందేళ్లను వివరించారు. కార్యదర్శి శ్రీ వేంకటరామయ్య వార్షిక నివేదికను చదివారు.

సభాధ్యక్షులు శ్రీ వేంకటావధాని శ్రీ కృష్ణమాచార్య శతావధాని రచించిన "స్తుతిగిరిముడు". శ్రీ హరిపురం వేంకటరామయ్య రచించిన "సందారి" గ్రంథాలను ఆవిష్కరించారు.

శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి "తమ చరిత్ర"లో పి రిచిన విశేషాలను, శ్లేష తమ శాస్త్రాలను బోధాహంగా ఉపన్యసించారు. గ్రంథకర్తలైన శ్రీ కృష్ణమాచార్య శతావధాని, శ్రీ వేంకటరామయ్యలు, ముఖ్యులు శ్రీ అవధాన శ్రీయుతులు కేశవపంతుల నరసింహశాస్త్రి, అరిపాల శ్రీధర్, గ్రంథకర్తలు

హానోయ్ ప్రతిపాదన చిత్తశుద్ధి పూర్వకమనే తెలిసతర్వాతనే నిర్ణయం

—వియత్నాంపై జాన్సన్ వైఖరి

వాషింగన్ జనవరి 7—

వియత్నాం యుద్ధం శాంతియుత పరిష్కారానికి దోహదకరం కాగల చర్చలు జరిపే అవకాశం వున్నదని దృఢంగా నమ్మకం కలిగినప్పుడే ఉత్తర వియత్నాంపై విమాన దాడులను నిలిపి వేయడానికి ప్రెసిడెంట్ జాన్సన్ నిర్ణయించుకొనగలరని అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి.

ఈ దృష్టితోనే శాంతి చర్చల విషయమై హానోయ్ చేసిన కొత్త ప్రతిపాదన అంతర్యాన్ని తెలుసుకొనడానికి అమెరికా తన దౌత్యమార్గాల ద్వారా విచారణలు జరుపుతున్నట్లు ఈ వర్గాలు పేర్కొన్నాయి.

హానోయ్ శాంతి ప్రతిపాదన చేసిన మరుక్షణం నుంచి ప్రెసిడెంటు జాన్సన్ పై దేశీయ, విదేశీయ వర్గాల ద్వారా ఒత్తిడి దాడులను నిలువుదల చేయాలన్న ఒత్తిడి తీవ్రతర మౌతున్నది.

తనపై విమానాల దాడులను బేషరతుగా ఆపుల చేసిన పక్షంలో శాంతి చర్చలకు తాను సంసిద్ధం కాగలనని ఉత్తర వియత్నాం ప్రకటించింది.

అయితే, ఈ విషయమై అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఉన్నతస్థాయి వికి. దౌత్య సలహాదారులు ప్రెసిడెంట్ జాన్సన్‌కు సూచించారు.

హానోయ్ సూచనను అంగీకరిస్తే, విమాన దాడుల నుంచి ఉత్తర వియత్నాం పూర్తిగా విముక్తమై, ఎదురు దాడులు వాగిందడానికి అవకాశమిచ్చినట్లు కొనడానికి వాడు సందేహాన్ని వెలిబుచ్చారు.

హానోయ్ చేసిన శాంతి ప్రతిపాదన చిత్తశుద్ధి పూర్వకమైనదో, లేక ప్రచార పరమైనదో దౌత్య మార్గాల ద్వారా తెలుసుకొనడానికి అమెరికా నిపుణులు ప్రయత్నిస్తున్నారు.

ప్రజల నుంచి దౌత్య ప్రతిపాదనలు నుంచి ఎంతగా ఒత్తిడి వచ్చినప్పటికీ దానికి లక్ష్యపెట్టక, అమెరికా తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొనే ప్రెసిడెంట్ జాన్సన్ ఈ విషయమై నిర్ణయం తీసికొనవలసిన వస్తుంది వర్గాలు వివరించాయి.

హానోయ్ ప్రకటన వెలువడగానే పశ్చిమ జర్మనీ, ఇండియా సమేతంగా విదేశాలు విమానాల దాడులను నిలుపుదల చేయవలసిందిగా ప్రెసిడెంట్ జాన్సన్‌ను కోరాయి.

ఉత్పత్తిదాయకమైన ఇరిగేషన్ ప్రాజెక్టులు

డాక్టర్ కె ఎల్. రావు వివరణ

రాయపూర్, జనవరి 7 — ప్రస్తుతం దేశంలో ఉన్న రక్షిత ఇరిగేషన్ ప్రాజెక్టులను ఆహార కొరతను తీర్చడానికి ఉత్పత్తి దాయకమైన ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయాలని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ అన్నారు.

హైదరాబాద్ వెడుతూ ఇక్కడ కొద్ది సేపు ఆగిన సందర్భంలో రక్షిత ఇరిగేషన్ పద్ధతులవల్ల ఎకరానికి 800 పౌండ్ల ధాన్యం వండితే, ఉత్పత్తి ఇరిగేషన్ క్రింద ఒక టన్ను (2240 పౌండ్ల) ధాన్యం ఉత్పత్తి కాగలదని డాక్టర్ రావు అన్నారు.

కొత్త పథకాలను చేపట్టడానికి బదులు ఇప్పుడున్న పథకాలను ఉత్పత్తిదాయకమైన పథకాలుగా మార్చడానికి కృషి జరుగుతుందని ఆయన అన్నారు.

నర్మదా, కృష్ణా నదీజలాల వివాదాన్ని గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ సంవత్సరాంతంలోగా అవి పరిష్కరించ బడగలవనే ఆశాభావాన్ని కేంద్ర మంత్రి వ్యక్తం చేశారు.

ఈ వివాదాల పరిష్కారానికి ఒక ట్రిబ్యునల్‌ను వేసే అవకాశం ఉన్నప్పటికీ, అటువంటి అవసరం ఉండకపోవచ్చునని ఆయన అన్నారు.

ఇటువంటి వివాదాలకు సంబంధించి మనం తాతియ దృక్పథాన్ని అవలంబించేటట్లయితే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనడం అసాధ్యం ఎంతమాత్రం కాదని ఆయన అన్నారు.

సి ని ఎటు డు శ్రీ కె. బి. కొటేలింగం అకాల మరణం

విజయవాడ, డిసెంబర్ 7—

సినీనటుడు, దర్శకుడు శ్రీ కె. బి. కొటేలింగం జనవరి 1 వ తేదీన విజయవాడ గవర్నమెంటు ఆస్పత్రిలో అకాల మరణం చెందారు. ఈయన నాయికుడు, పెళ్లిచేసిచూడు, మాయాబజార్, పెద మనుష్యులు, ఏకలవ్యుడు, ముద్దబంధిత సినాయక, చుక్క మొదలైన అనేక చిత్రాలలో నటించారు.

ఈయన వయస్సు 30 సంవత్సరాలు.

పౌల్ట్రీ బీడర్సు అసోసియేషన్

తాడేపల్లిగూడెం జనవరి 7— ఎస్ కోట జిల్లా పౌల్ట్రీ బ్రీడర్సు అసోసియేషన్ తరఫున ఏడుగురు చిత్తూర్నుదవిశీలిలో ఇక్కడ ఏర్పాటుచేసిన కోడి గుడ్లు ఉత్పత్తి ధరలు అనివార్య కారణాలవల్ల పెరగడం వేశారు. తిరిగి ఎప్పుడు నిర్ణయించేది చివరి నిర్ణయముందుగా ప్రకటించగలమని అధ్యక్షులు శ్రీ టి. మంగరాజు ప్రకటించారు.

స్కూల్ టీచర్లకు ఉద్యోగులకు హిందీలో బోధించడానికి ఒక పథకాన్ని అమలుపరచాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్లు అరుణేంద్రం వార్త.

వర్కింగ్ కమిటీ సమావేశం

(1 వ పేజీ తరువాయి)

వర్కింగ్ కమిటీ సమావేశం అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ నిజలింగప్ప, పదవి నుంచి నిష్క్రమించనున్న శ్రీ కామరాజ్‌తో సహా నీలంగారు నాయకులు అభివర్ణిస్తున్న గ్రీన్‌లాండ్ గెస్ట్ హౌస్‌లో జరిగింది.

కొత్త తీర్మానం కేవలం రాజకీయ సమస్యలకు సంబంధించినదిగా వుండరాదని శ్రీ నాథక్ అభిప్రాయపడ్డారు.

పెక్కు కాంగ్రెసేతర రాష్ట్రాలలో ప్రతిపక్షంగా వుండాల్సిన కాంగ్రెసు పార్టీ వ్యవహరించవలసిన పద్ధతి నిమిత్తం ఆలోచనలు ఇవ్వగలని శ్రీ నాథక్ అభిప్రాయపడినట్లు సమాచారం చెప్పారు.

ముఖ్యమంత్రి పదవి లక్ష్యం కాంగ్రెసేతర మంత్రివర్గాలు పనిచేస్తున్న తీరు, దేశంలోని పెక్కు ప్రాంతాలలో శాంతి, భద్రతల పరిస్థితికి ప్రమాదకారిగా తలెత్తుతున్న లోపాలకు సంబంధించినదని ఆయన అన్నారు.

సంస్థ వ్యవహారాలు

వర్కింగ్ కమిటీ సమావేశంలో సంస్థకు సంబంధించిన విషయాలు చర్చకు కూడా వచ్చినవని ఆయన అన్నారు.

వార్డు ఎదుర్కొంటున్న సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో ఇప్పటికే పదవికి ఒక సలహాను పంపాలని అధ్యక్షులు నిర్ణయించారు. వెలువడ్డ కొన్ని ప్రశ్నలకు శ్రీ నాథక్ అలాగే సమాధానం చెప్పారు.

"భాషా సమస్యపై తీర్మానాలు వుండబోవు"

భాషా సమస్యపై ఎటువంటి తీర్మానాలు వుండబోవని కూడా ఆయన స్పష్టంచేశారు.

ఇటీవల కోయంబత్తూరులో సంభవించిన దుర్ఘటనలు కొద్దిమంది వ్యక్తిగత ఒత్తిడులకు లోనయ్యారు. అంతకుముందు శ్రీ సైదా సత్యనారాయణమూర్తి జమీందారు ఇంటివద్ద నున్న శివలింగాన్ని నోటినుంచి తీసి తిప్పడానికి ఇచ్చారు.

ఎల్. ఐ. సి. నుంచి పదిలక్షల అప్పు

—కాకినాడ కౌన్సిల్ తీర్మానం

కాకినాడ, జనవరి 6— స్థానిక పురపాలక సంఘం సమావేశం ఇటీవల చెయిర్మన్ శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి అధ్యక్షతన జరిగినది.

సమావేశంలో పురపాలక సంఘం అధ్యక్షులు వెంకటరమణమూర్తి ప్రసంగిస్తూ, పట్టణంలో నీటి ఎద్దడి ఎక్కువ అవుతుందని, దానికి నిర్మూలనకు జగన్నాథపురంలో ఒకటి, పాత కాకినాడలో ఒకటి హైలెవెల్ బావులను కట్టవలసినవి, కుళాయి చెరువు ఆవరణలో పీల్ టెక్ కట్ట వలసినవి, ఇందులు జీవన భీమా సంస్థనుంచి పది లక్షల రూపాయలు ఋణం తీసుకొనవలసినవి చెప్పారు.

ఈ మేరకు ఆయన ప్రతిపాదించిన తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించినది.

విజయవాడ వాస్తవ్యులు శ్రీ నిమ్మగడ్డ వెంకట కృష్ణారావుగారి నాల్గవ కుమారుడు ఉదయ భాస్కరి దుర్గాప్రసాద్ (బి ఇంజనీయరింగ్) ఇన్సుల పిద్యార్థినికి జనవరి మూడవ తేదీన మద్రాసు మాంచి జయలక్ష్మి దేవి పెళ్ళాడు. వివాహాన్ని విమానాశ్రయంలో అనుసరించి శ్రీయుతులు దుక్కిపాటి మధుసూదనరావు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, శివలింగ రాధాకృష్ణ, యర్రా కిన్నయ్య, బంధు మిత్రులు పాల్గొన్నారు.

శ్రీ దేముడు అప్పాయి రాక

కాకినాడ, జనవరి 7— మొన్న స్థానిక జగన్నాథపురం సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి శ్రీ వెంకటేశ్వర్లుమి వారి ప్రసాదాగా భాగ్యాన్ని శ్రీ దేముడు అప్పాయి పట్టేసిన విందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఆనాటి సభకు శ్రీ పైడా వెంకట నారాయణ అధ్యక్షత వహించారు. పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ పుట్టా వెంకట రమణమూర్తి స్వాగతం పలికి వ్యక్తులను పరిచయం చేశారు. శ్రీ వి. వి. ఎస్. పాత్రుడు భక్తి, ప్రేమ మార్గం గురించి ప్రసంగించారు.

శ్రీ దేముడు అప్పాయి ప్రసంగిస్తూ, భక్తి, ప్రేమ మార్గాలద్వారానే మోక్షం సులభ సిద్ధమవుతుందని, కలికాలంలో శ్రీ వెంకటేశ్వర స్వామి నామ జపమే మానవజాతికి శరణ్యం అన్నారు.

వేలాది భక్తుల సమక్షంలో ఆయన సంకల్ప బలంచేతనే ఇదివరకే సృష్టించి పట్టులను పంచాడు. అంతకుముందు శ్రీ పైడా సత్యనారాయణమూర్తి జమీందారు ఇంటివద్ద నున్న శివలింగాన్ని నోటినుంచి తీసి తిప్పడానికి ఇచ్చారు.

పిరంగిపురం సమితిలో రహదార్లు

అభివృద్ధికి బడ్జెట్టులో రు. 75 వేలు మంజూరు

పిరంగిపురం, జనవరి 7— గుంటూరు జిల్లా పిరంగిపురం పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల ప్రెసిడెంటు శ్రీ పొదుల కోటిరెడ్డి అధ్యక్షతన జరిగినది. 1967-68 సవరణ బడ్జెట్టు, 1968-69 అంచనాల బడ్జెట్టును ఏకగ్రీవంగా ఆమోదించారు. గ్రామీణ రహదారులకు రు 75 వేలు, వ్యవసాయానికి రు 31 వేలు, పశుసంవర్ధకానికి రు 14 వేలు, గ్రామీణ మంచినీటి పథకానికి రు 40 వేలు, పాఠశాలల నిర్మాణానికి రు18 వేలు ఖర్చుచేయడానికి తీర్మానించారు.

సూరనంగా ఎన్నికైన పెదకొత్తపాలెం సర్పంచ్ శ్రీ మాగంటి నారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. స్థాయీసంఘాల భాగీలు ఎన్నికలు జరిపి, ఒకటవ స్థాయీసంఘానికి శ్రీ త్రిపురేనల్లా అంజనేయులును, అరవ స్థాయీసంఘానికి శ్రీ కంజుల ఎల్లయిందా రెడ్డి, శ్రీ యేడువ పోటిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఆర్. వి. ఎస్. నరసింహారావు బడ్జెట్టును ప్రవేశపెట్టారు.

సతెనపల్లి మార్కెటింగ్ సొసైటీకి కొత్త పాలకవర్గం

పిరంగిపురం, జనవరి 7— సతెనపల్లి కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి ఎలక్షన్ ఆఫీసరు శ్రీ కె. వి. ఎస్. మాధవరావు సమావేశపరచిన మహాజనసభలో ఇటీవల ఈ కింది వారు ఎన్నికయారు: శ్రీ వన్నెల వెంకటరెడ్డి ప్రెసిడెంటు, శ్రీ నూనెల హనుమంతరెడ్డి వైస్ ప్రెసిడెంటు, శ్రీ కర్రుల కోటిరెడ్డి, దుగ్గెనపూడి వీరారెడ్డి, బసగాని రెడ్డెమ్మ, దొర్ల యల్లమందయ్య, తూమాటి సత్యనారాయణదాదయ్య, చింతల పాటి శివరామకృష్ణ బోయపాటి, పి. సి. వెంకటరెడ్డి.

విడుదలలో సాహిత్య సభలు

విడుదలలో, జనవరి 7— గుంటూరు జిల్లా విడుదలలో పి. డి. ఎస్. కాలేజ్ ఆవరణలో సాహితీపీఠం ఆధ్వర్యాన సంక్రాంతి సందర్భంగా 13, 14వ తేదీలలో సాహిత్య సభలు జరుగుతాయని అధ్యక్షులు శ్రీ పాములపాటి బుచ్చినాయుడు తెలియజేశారు.

మొదటిరోజు ఉదయం సభకు "ఆంధ్రజ్యోతి" సంపాదకులు, రాజ్యసభ సభ్యులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. డాక్టరు తూమాటి దోణప్ప, శ్రీ గోగినేని శ్రీమన్నారాయణ ఉపన్యసిస్తారు. మధ్యాహ్నం సభకు హైకోర్టు జడ్జి శ్రీ అవుల సాంబశివరావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ సంజీవదేవ్, శ్రీ ఏ.ఎస్. కృష్ణ తగవామలు ఉపన్యసిస్తారు.

రెండవ రోజు ఉదయం శ్రీ దువ్వూరి వెంకటరమణశాస్త్రి అధ్యక్షతన శ్రీ కొత్త సత్యనారాయణచౌదరి "మధ్యమిక" గ్రంథావిష్కరణ, పండిత గొర్రెపాటి వెంకట సుబ్బయ్య "సరోజినీ" గ్రంథ సమర్పణ జరుగుతాయి. మధ్యాహ్నం డాక్టరు కాసరనేని సదాశివరావు అధ్యక్షతన కవితాగోష్ఠి జరుగుతుంది.

అదనపు భూమి శిస్తు సమస్యలు

కృష్ణాజిల్లా సభలలో శ్రీ గౌతు లచ్చన్న వివరణ

విజయవాడ, జనవరి 7— భూమి శిస్తు పెంచుట సమస్యపై తీసుకొంటున్న చర్యలను కృష్ణాజిల్లా గుడివాడలో శ్రీ గౌతు లచ్చన్న ఇటీవల కొందరు పెద్దలతో చర్చించారు. ఆయన ముదినేపల్లి నియోజకవర్గం లోని గుడ్లవల్లేరు, పమిళ్లమర్రు పాలెం గ్రామాలలో పర్యటించారు.

వడాలిలో రాత్రికి దేవాలయం ఆవరణలో శ్రీ వీరమల్లు దక్షిణామయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, పంచాయతీ పర్యవేక్షణ శ్రీ వరహా బాబయ్య నాయకులకు స్వాధీనం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ కొనకళ్ల నారాయణరావు లచ్చన్న వెనుకబడిన వర్గాలకు చేస్తున్న సేవలను వివరించారు. జిల్లా స్వతంత్రవాణి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి స్వతంత్ర పార్టీ సాధించిన విజయాలను వివరించారు.

శ్రీ లచ్చన్న మాట్లాడుతూ పోవలిశం పేజీతో అల్యూమినియం ప్రభుత్వం కలిగించిన కష్టనష్టాలను కాంగ్రెసు ప్రభుత్వం కలిగించిన కష్టనష్టాలను పోలాహరణంగా వివరించారు. భూమిశిస్తును గురించి రైతులు ఆందోళన పరిందవలసిన విధానాలు చెప్పారు.

మచ్చేశ్వరం నియోజకవర్గం అర్తమూరు గ్రామస్తులు శ్రీ లచ్చన్నకు ద్యాంబడ్డాలద్వారా ప్రాగతం చెప్పారు. వారికి శ్రీ మోదకవరపు సింహాంధ్రప్రతిపాదించారు.

శ్రీ మోదుపల్లి సూర్యప్రకాశరావు స్వాగత వక్తగా పనిచేశారు. శ్రీ మామిడిమూడి అంజనేయులు గ్రామస్తుల తరపున శ్రీ లచ్చన్నకు వస్త్రబహూకరణ చేశారు.

శ్రీ లచ్చన్నగారి సేవా, త్యాగపరతను గురించి గ్రామస్థులు వివరిస్తున్న ఇవ్వండులను వివరిస్తూ సభ్యులకు శ్రీ పరిపాలం, శ్రీయుతులు మోదర్ల కృష్ణమూర్తి, శ్రీ ఎం. వి. శర్మ, పేమూరి నాగభూషణం, యార్లగడ్డ వీరాస్వామి మాట్లాడారు.

శ్రీ లచ్చన్న మాట్లాడుతూ గ్రామాలలోని రైతు కూలీలు కలసికట్టుగా వున్నారు. వారు సాధించుకో లేదంటూ వుండిదన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలను ప్రజలకు కలుగకుండా కష్టనష్టాలను అయన వివరించారు. ప్రతిపక్షంగా స్వతంత్ర పార్టీ ప్రజల అండదండ కలవడం తుందని, యదార్థపరిస్థితులను ప్రజల ముందువుంచుతుందనే స్వతంత్ర పార్టీ ధ్యేయమని చెప్పారు. శ్రీ మోదుగ మూడి అంజనేయులు వందన సమర్పణంతో సభ సమాప్తమైంది.

మాచర్ల సమితిలో కుటుంబ నియంత్రణ

మాచర్ల, జనవరి 7— గుంటూరు జిల్లా మాచర్ల పంచాయతీ సమితి అధ్యక్షుడు ఇటీవల మాచర్ల, అన్నలదేవి, పాలువాయి, నాగులవరం, కండ్లగుండి గ్రామాలలో వేసవిమ అనారేషన్లు సమితి వి. హెచ్.సి. బృందం, డాక్టరు వెంకటరెడ్డి బృందం నిర్వహించారు. ఫ్యాక్ రెడ్డిమెంటు ఆపరేషన్లు, సర్జరీలు చేశారు.

సమితి కేటాయించిన రెండు వందలు అనారేషన్లుగాను 375 అనారేషన్లు చేశారు.

కళ్లజోళ్లు బహూకరణ

విజయవాడలో లయన్సు క్లబ్బు ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, జనవరి 7— నిన్న రాత్రి ఇక్కడ జరిగిన లయన్సు క్లబ్బు సమావేశంలో అధ్యక్షులు శ్రీ జె. పి. డి దృష్టి లోపంగల వారికి కళ్లద్దాలందించి ఉచితంగా మరి పనులను బహూకరించారు.

డాక్టరు డి. ఎల్. నారాయణ వివేదికను సమర్పించారు.

శ్రీ కె. పిళ్లారావు లయన్సు క్లబ్బు నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.

కార్యదర్శి శ్రీ యద్దనపూడి చిరంజీవిరావు వందన సమర్పణం చేశారు.

పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం, జనవరి 7 —స్థానిక పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం నాలుగవ తేదీన ఇక్కడ చైర్మన్ శ్రీ మున్నా రామారావు అధ్యక్షతన జరిగినది.

ఉక్కొక్క వార్డులోని రోడ్ల సమీక్షలు అయిన వందల రూపాయల 17 వార్డుల ఎనుకలకు రు 8,50 లు, రామారావు పేటలోని ఒకటవ నెంబరు పాఠశాలకు భవనాన్ని జరీదు పనేందుకు, రు. 4,400 లు, మునిసిపల్ ఆర్టరీ ప్రైమరీ స్కూల్, బ్రేక్ ఇన్ స్పెక్టరు పీజులకు రు 1,700 లు శ్రీ పొట్టి శ్రీరాములు స్మారకపరిషత్ కి విశాఖలో నిర్మించిన రాయితీలు కేటాయిస్తూ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ వల్లా రామారావు వందనసమర్పణం చేశారు.

తెనాలి సమితి కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటావిష్కరణ

తెనాలి, జనవరి 7—రాష్ట్ర మధ్యపానిషేధ శాఖామంత్రి శ్రీ పెద్దిగళ్ళ సత్యనారాయణరావు గత నెల 31 వ తేదీన తెనాలి పంచాయతి సమితి కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ మన్నె సత్యనారాయణ అధ్యక్షతవహించారు. సమితి వైస్ ప్రెసిడెంటు శ్రీ రావిపాటి అంజనేయులు స్వాగతోపన్యాసం సమర్పించారు.

మంత్రి శ్రీ సత్యనారాయణ ప్రసంగిస్తూ, రాష్ట్రప్రభుత్వ ఖజానాల వసూళ్ళు, కుటుంబ నియంత్రణ, శిక్షణకేంద్రాల నిర్వహణ, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలలో తెనాలి సమితి చేసిన కృషిని, చేరిన అభివృద్ధిని ప్రశంసించారు.

మహాకవి వాణి

మంగళవారం, జనవరి 9

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 బజారు ధరలు. 6.55 విరామ సంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 గ్రామం. 7.45 సంగీత కిరణ. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 వనితావాణి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. సా॥5.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 పూజా కొలకేపం. 6.30 చిత్రతరంగిణి - పిల్లల సంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంకటీమలు. 7.45 రేడియో వార్తావాహిని. 8.00 లలిత సంగీతం. 8.15 ప్రసంగం 8.30 ఫిల్లలుంచి రిలే. 8.40 ప్రాదేశిక మరుగుపంగిక. 9.00 ఆంగంలో వార్తలు. 9.15 ఫిల్లలుంచి రిలే. 9.30 భక్తరామదాసు హరికథ. 1.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన. ప్రసారసమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, సుప్రభాతం. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని. 7.00 తెలుగులో వార్తలు. 7.10 విజయవాడ పలకే 7.45 సూక్తిముక్తావళి. 7.50 బజారు ధరలు. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 వనితావాణి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రసీమ 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్యప్రకటనలు. విరామ సంగీతం. 6.30 గ్రామస్తుల రేడియోగోష్ఠి. 7.00 తెలుగులో వార్తలు. 7.15 తెలుగుదాట 7.30 సవభారతవిద్యార్థులు. మూలగా కాలు 7.40 విరామ సంగీతం. 7.45 రేడియో వార్తావాహిని. 8.00 పేదుకోరిన పాటలు. 8.30 రేడియో న్యూస్‌రీల్. 8.40 లయన్ సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ (7.20 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని. 6.30 నేటి కార్యక్రమ సమీక్షణ. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సంగీతామృతం 8.15 తమిళ మహిళా కార్యక్రమాలు. 9.15 వీణ. 10.30 మధురగీతం. 10.50 ఆంగ్లంలో వార్తలు. మ॥12.00 కార్మికుల కార్యక్రమం. 1.00 త్రీల కార్యక్రమం. 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం. సా॥ 6.00 విరామసంగీతం. 6.15 స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు. 6.30 వాద్యసంగీతం. 6.45 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.00 పట్టాభి విమర్శనం. 8.10 విరామసంగీతం. 8.45 జానపదగేయాలు 9.00 ఆంగ్లంలో వార్తలు. 11.00 జనగణమన. ప్రసారసమాప్తి.

మద్రాస్ - బి

211.5 మీ (1420 కిలోసై)

6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 మద్రాస్ ఎవరెస్ట్. 6.30 యువవరాణి యువకులవార్తల దర. 6.45 చిత్ర సంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతమంజరి. 7.30 చిత్రగానం. 8.00 గాత్రం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఫిల్లలుంచి రిలే 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.45 వాతావరణ సూచన. జనగణమన. ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 కీర్తనలు. 2.10 ఉర్దూలో వార్తలు 2.30 త్రీల కార్యక్రమం. 6.00 చిత్రమాడే. 9.15 ఉర్దూలో వార్తలు. 9.30 ఉర్దూలో కార్యక్రమం. 10.00 జనగణమన. ప్రసారసమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ (7.20 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని. 6.30 నేటి కార్యక్రమ సమీక్షణ. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సంగీతామృతం 8.15 తమిళ మహిళా కార్యక్రమాలు. 9.15 వీణ. 10.30 మధురగీతం. 10.50 ఆంగ్లంలో వార్తలు. మ॥12.00 కార్మికుల కార్యక్రమం. 1.00 త్రీల కార్యక్రమం. 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం. సా॥ 6.00 విరామసంగీతం. 6.15 స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు. 6.30 వాద్యసంగీతం. 6.45 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.00 పట్టాభి విమర్శనం. 8.10 విరామసంగీతం. 8.45 జానపదగేయాలు 9.00 ఆంగ్లంలో వార్తలు. 11.00 జనగణమన. ప్రసారసమాప్తి.

మద్రాస్ - బి

211.5 మీ (1420 కిలోసై)

6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 మద్రాస్ ఎవరెస్ట్. 6.30 యువవరాణి యువకులవార్తల దర. 6.45 చిత్ర సంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతమంజరి. 7.30 చిత్రగానం. 8.00 గాత్రం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఫిల్లలుంచి రిలే 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.45 వాతావరణ సూచన. జనగణమన. ప్రసారసమాప్తి.

పల్లెలు-పట్టణాలు

మహేంద్రవాడ : కృష్ణాగోదావరి జిల్లా మహేంద్రవాడ పంచాయతీకి రావడం రోజులపాటు శ్రీ గీతాచార్యుల అమృత వార్షికోత్సవాలు జరిగాయి. గీతా ప్రచారకులు శ్రీ వీరమాచనేని వెంకట్రామయ్య కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ యల్లాప్రగడ వెంకటరమణరావు, శ్రీ యల్లాప్రగడ వెంకట ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించిన సభలలో శ్రీ పాపిశెట్టి మారెడ్డి, శ్రీ వీరమాచనేని ఆంజనేయస్వామి ఉపన్యసించారు. శ్రీ అయినంపూడి కేమయ్య భాగవతాలు అవధాని రామయ్య ఎన్నికయ్యారు. విందు కాక, శ్రీ జి. వెంకటకర్మ ఊరి పోటీ చేశారు.

ఘంటసాల : ఎంప్లాయీస్ కార్పొరేట్ అపాయింట్‌మెంట్ సూచిత సంవత్సరానికి ఈ కింది పాలకవర్గాన్ని మొన్న ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: డాక్టరు ఎ. వెంకటేశ్వరరావు ప్రెసిడెంటు శ్రీ ఎం. ఎం. కేవరామమూర్తి వైస్ ప్రెసిడెంటు. శ్రీ ఆర్. వి. ఎస్. శాస్త్రి సెక్రటరీ. శ్రీ జి. లీలాకృష్ణయ్య జాయింటు సెక్రటరీ. శ్రీ కె. రంగారావు కోశాధికారి. మరి నలుగురు సభ్యులు.

వినుకొండ : తాలూకా నాన్ గజిటెడ్ ఉద్యోగుల ఇటీవల శ్రీ సి. హెచ్. రామకోటేశ్వరావు అధ్యక్షతన సమావేశమై సూచిత సంవత్సరానికి ఈ కింది వారిని పాలకవర్గం సభ్యులుగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ డి. సాంబశివరావు, ఉపాధ్యక్షులు: శ్రీ వి. నాగేశ్వరరావు, సెక్రటరీ: శ్రీ డి. గోపాలకృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ: శ్రీ జి. శ్రీరామచంద్రమూర్తి, కోశాధికారి: శ్రీ టి. నారాయణ, మరి పదకొండు మంది సభ్యులు.

నరసాపురం : శ్రీ వాణీ సర్కింగ్ హోం ప్రథమ వార్షికోత్సవం ఇక్కడ మొన్న కాపనసభ్యులు శ్రీ జన్నాది లక్ష్మయ్యగారి అధ్యక్షతన జరిగినది. తొలుత సర్కింగ్ హోమ్ వీరా పాపులు డాక్టరు పిలుబుల్లి సత్యనారాయణరావు అతిథులకు స్వాగతం చెప్పారు. ప్రయుతులు పి. వి. ఎన్. రావు, డాక్టరు ఇ. ఎస్. స్వామి, పొరిశెట్టి శేషావతారం. మొదట్లు నేనారు ఈ సందర్భంగా ప్రసంగించారు.

దేవరపల్లి : పంచాయతి అధ్యక్షుడు వీరేశ్వరావును పెదపాడు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ వేగుంట రత్నరావు రామయ్య ప్రారంభించారు. పదుపుపు గ్రామాభివృద్ధి గురించి ఉపన్యసించారు.

ఏలూరు: పెదపాడు పంచాయతి సమితి గ్రామసేవకుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ కేసరి ఎలి ఆంజనేయులు సత్రంలో జరిగినది. సూచిత సంవత్సరానికి శ్రీ కె. పోతురాజు అధ్యక్షులు. శ్రీ ఎ. సూర్యనారాయణ కార్యదర్శి. ఉపాధ్యక్షులుగా శ్రీమతి వి. హేమలతమ ప్రతిపాదనగా శ్రీ ఎ. కృ

"భాషా సమస్యను ఏ ఒక్క పార్టీ పరిష్కరించజాలదు"

ఎ. ఐ. సి. సి. అధ్యక్షుడు శ్రీ కె. డి. మాలవీయ ఉద్ఘాటన

హైదరాబాద్, జనవరి 7— భాషా సమస్య రాజకీయ పరుగులతో పరిష్కరించ జరిగిన పెద్ద సమస్య అని ఎ. ఐ. సి. సి. అధ్యక్షుడు శ్రీ కె. డి. మాలవీయ అన్నారు.

ఉద్రిక్తతకు కారణభూతమైన తమ సమస్యకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తమలో ఎప్పుడూ ప్రదర్శించక పోవడమే అయిన అన్నారు.

శ్రీ మాలవీయ కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి శాశ్వత ప్రత్యేక ఆహ్వానితులు. వర్కింగ్ కమిటీలో సంప్రతించిన అనంతరం భాషా సమస్యపై డి. ఎం. కె. జనసంఘం, ఎస్. ఎస్. పి. మొదలైన పార్టీలు ఏకగీతంగా తమ్మే నిర్ణయాన్ని భాషా అమోదించగలవని ప్రధాన ఒక ప్రకటన చేయాలని అయిన అన్నారు. ఈ పార్టీలు గనుక ఒక ఏకగ్రీవ నిర్ణయానికి రాలేక ఎడిటర్ అధికారాన్ని (నివరణ) తట్టుకు దా తోపాటు అమోదించబడిన తీర్మానాలకు అందరు బద్ధులుగా వుండాలని అయిన అన్నారు.

భాషాసమస్యపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తప్పుగానంగా తనకు సమ్మతమే నని శ్రీ మాలవీయ అన్నారు. కాని ఇది ఒక్క పార్టీ పరిష్కరించేదంటే ఉన్న సమస్యకాదని అయిన అన్నారు.

"వివిధ సంస్కృతుల సంగమం మన భారతీయ సంస్కృతి"

కొత్త రఘూమయ్య ఉద్ఘాటన

హైదరాబాద్, జనవరి 7— భారతీయ సంస్కృతికి ప్రధానమైన లక్షణం సహనశీలత. యువకులు అలవరచుకోవాలని శ్రీ మాలవీయ పిలుపునిచ్చారు.

సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ కొత్త రఘూమయ్య నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

అన్నివిధాల యువతీ అభివృద్ధి కాబోతున్న భారతీయ సంస్కృతులు. భారతీయ భాషా సంపదకు ప్రాచుర్యత్వం ఇస్తూ భారతీయ సంస్కృతిని అభివృద్ధి చేయడం మన బాధ్యత అయిన అన్నారు.

భారతీయ సంస్కృతుల సంగమమే మన భారతీయ సంస్కృతి అని అన్నారు. దాని ప్రత్యేకత తత్వం ఎట్టి మార్పు రాలేదని అన్నారు. ఇంత సంస్కృతులు, మతాలు, జాతులు మనం మనవిలు సహనశీలత అందుకు ప్రధాన కారణమని శ్రీ రఘు రామయ్య అన్నారు.

భారతీయ సంస్కృతి వివిధ సంస్కృతుల సంగమమని అని అన్నారు. దానిని, ఆర్య, ద్రావిడ, హిందూ ముస్లిం జైన క్రిస్టియన్ సంస్కృతులలో ఎక్కడ దానితో దీనిని కలిపి పెడదామని వీలు లేదని కేంద్ర మంత్రి అన్నారు.

కాంగ్రెసు మహాసభల సందర్భంలో సాంస్కృతిక కార్యక్రమం

జాతీయవాదులు సిగిరీ, జనవరి 7— 71వ కాంగ్రెసు మహా సభలలో పాల్గొనే ప్రతినిధుల వినోదం కోసం సభలు జరిగే రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.

దేశంలో వివిధ రాష్ట్రాల నుండి కాక అనేక ప్రముఖ నాయకులు ఇందులో పాల్గొంటారు. మధ్య రాత్రి వరకు కార్యక్రమాలు జరిగి ఉదయం 1 21 గంటలకు నిర్వహణ జరిగినది.

మొదటి రోజు రాత్రి తెలుగు నాట్యం, కన్నడ యక్షగానం, తమిళ నాటకం, పంజాబీ గీతాలు, గుజరాతీ నృత్యం జరుగుతాయి.

ఏడవ రోజు రాత్రి వంగభాషా గీతాలు కథాలిపేత వాయిద్యం కలిసి మనిషాలపాలు కుమారి యామినీ కృష్ణమూర్తి పాడి నృత్య కార్యక్రమాలకు ప్రధాన అలంకరణ చేకూర్చుతుంది.

ఆరవ రోజు అంటే 11 వ తేదీన 125 విమిషాలపాటు జరిగే ఎడ్యుకేషన్ శ్రీ దాన కల్యాణం నృత్య కార్యక్రమం ప్రదర్శించబడుతుంది.

సాంస్కృతిక కార్యక్రమాలన్నీ రాత్రి 9 00 గంటల నుండి లాల్ బహదూర్ స్టేడియం లో నిర్వహించబడుతుంది.

తెనాలిలో రక్షాళ్ళ సమ్మేళనం

తెనాలి, జనవరి 7— గత మూడు రోజులుగా ఇక్కడ జరిగిన రక్షాళ్ళ సమ్మేళనం ప్రతినిధి నిండ నిండుగా సాగింది. ఈ సమ్మేళనం ముగింపు సందర్భంగా మధ్య రాత్రి ఎట్లు శ్రీంపుల అధ్యాత్మ విద్యాప్రదర్శనం జరిగింది. రక్షాళ్ళ అద్దాలు ఆదివారం రోజున పూజలు రూపాయి వారు. ఇవి మిగిలిన అదనపు రోజులలో పూజలు 1 21 గంటల నిర్వహణం జరిగినది.

మొదటి రోజు రక్షాళ్ళ తిరుగుబాట్లు.

ఏలూరు పట్టణంలో పారిశుద్ధ్యంపట్ల శ్రద్ధ

చెయిర్మన్, కౌన్సిలర్లకు సంక్షేమ సంఘం సన్మాన సభలో విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఏలూరు, జనవరి 7—

పట్టణ పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా మొన్న సానికి పురపాలక సంఘం అధ్యక్షుడి, ఉపాధ్యక్షుడి, అల్డర్ మన్, కౌన్సిలర్ కు తాము చేసిన సన్మాన సభలో సంక్షేమ ప్రయాణికుల సంఘం వారు అభ్యర్థించారు.

పట్టణ ప్రయాణీకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ ముంగల దేవేంద్రరావు తమ అధ్యక్షోపన్యాసంలో అనేక యేసిన వ్యర్థ వ్యయ విధిని వివరించిన గణనీయమైన అభివృద్ధిని వివరించారు.

ఈ సందర్భంలో గా. 32 లక్షల రూపాయల ఆదాయం కల మునిసిపాలిటీ ఏమి చేయవలసి తెలుసుకొన్న హక్కు పట్టణ పౌరులందరికీ వున్నదని, పట్టణంలో పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా మొదలయినవి అధ్వాన్నంగా వున్నాయని, కొన్ని రోడ్లు, కొన్ని కార్డులు కూలి, మత పార్టీ, కార్యక్రమాలకు అతీతంగా కలసి కట్టుగా పనిచేయవలసి వున్నదని ప్రజలు ఏమీ సంఘం తరఫున శ్రీ ఏలా నరాయణరావు సరళి ఎత్తం సమర్పించారు.

పట్టణ ప్రయాణీకుల సంఘం తమ దృష్టికి తీసుకొచ్చిన విషయాలను శ్రద్ధతో, నాలుగు తోడుకొనగలిగింది. ఎలిచేయు గలమని ముగింపులు కొన్నిటి చెయ్యగలని శ్రీ మోతీ కృష్ణారావు, కొన్నిటిని శ్రీయుతులు వీరు ఉప్పు వెంకటనారాయణ ఎం. కె. వి. కృష్ణారావు, యారకమ్మయ్య, పాపారావు, నూలువాటి శ్రీహరిరావు, వీమునూరి రామారావు, కీరం కృష్ణ బాగానాలు చేశారు.

సభలో శ్రీయుతులు సామంతుల వెంకటేశ్వరరావు, కమ్ముల సుబ్బయ్య, కె. జయశేఖర్, ఆకుల సుబ్బారావు, రంగా వెంకటనర్సయ్య మట్టాడుతూ ఒక ప్రక్కన రోడ్లు, రోడ్డుకు ఎదురుగా ఇంకొక వైపు మరికి పిలగు ఉంది. తుక్కుల వెడద మాండలికి వదిలేసి పోల్లు, గీసుకు ఇవుకు రోడ్లు ఎలా ఆరోగ్యాన్ని, కోళ్ళు కలిపి పెంచేటం పాంపేమన్నాయని, ఇ దొర్యాగ్య స్థితిని ఇలాగే కొనసాగ నివ్వడం కీడుకరం కావని కఠినంగా విమర్శించారు.

శ్రీ ఇంజి. సంఘ కార్యదర్శి శ్రీ మోదర్ల కృష్ణమూర్తి స్వాగతం పలికారు. సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ దారపు హనుమానాయణ మన్మథులను శాలువాలతో సత్కరించారు.

తాము సమర్పించిన సన్మాన, వినతి పత్రంలో పట్టణ ప్రయాణీకుల సంఘం తాము పురవాసులకు చేయగలిగిన పనులు చేపట్టి పూర్తిచేయవలసిన పనులను కొన్ని గుర్తు చేశారు.

"ఇప్పుడు పెన్న పనులను సమన్వయం పరచి ఎక్కువలో ఏ అన్ని ప్రాంతాలకు 11 లక్షల గ్యాలన్లను జనులు కనీసం 18 లక్షల గ్యాలన్లు మంచినీటిని సరఫరా చేయాలి. ఇప్పుడు పని 7.30 గంటలు మాత్రమే నీటిని సరఫరా చేయడం కాక, 14 గంటలు పాటు నీటిని అందించాలి. మార్చి 31 లోపల ఒక చెరువులో కైనా వారికి తీయాలి. వేసవి ఏ ఫ్లోరైడ్ పిలు పెడేటట్లు మంచి స్థితిలో వుంచాలి. గ్రామంగా ప్రారంభించిన మోటారికరీ పిలు పెడేటట్లు పట్టణానికి పని చేయాలి. 3 50 లక్షల గ్యాలన్లు చదువు అదనపు గ్యాలన్లు కల్పి తీసేటట్లు అందించాలి.

"నీటి సంపులు మరి. ఇండ్ల సంపులు మంచి ప్రజలకు ఉపయోగపడేటట్లు వృధా పోయే నీటిని అరికట్టడానికి ఏకకాలంలో నీళ్ళు లేక, ఇండ్లలో సంపులు యథా స్థానాలలో వుంచాలి. ఈ సమస్యపైన ప్రభుత్వపక్షం ఎక్కడం విజయం కూడా అదర వున్నది.

"కాలువకు దక్షిణ భాగాన ప్రధానవేత్త ఎత్తు 1965 నాటికి మనకు 40 లక్షల రూపాయలతో పూర్తిచేయబడింది. అయితే, అయిదువేలకు పైగా ఇళ్ళకు పొగ్యం ఏర్పరచవలసి వుండగా. ఇప్పటికి మూడు వందల ఇళ్ళు మాత్రమే కనెక్షను ఇచ్చారు. మిగతా ఇంట కూడా త్వరితగతిన కనెక్షన్లు ఇవ్వబడుతూ వుండాలి. ఇందువల్ల తగిన లక్ష్యం తగ్గించవచ్చు. ప్రజలకు అదనంగా చెల్లిస్తున్న పెండింగ్ బిల్లులు వగైరా పోతాయి. దోమల సమస్య కొంత నివారణపై పోతుంది.

"మునిసిపల్ కాలనీలో విపరీతమైన కాస్మాన్ని నివారించాలి. పట్టణంలో రోడ్డు కమంగా తారురోడ్డుగా మార్చాలి ప్రస్తుతం వున్న తారురోడ్లను మెటలింగ్ మందిస్థితిలో వుంచాలి.

"మనిషిపాలిటికి తనివితీరని అవసరం లేని కాలువలాగా ఎమిటో చూసి ప్రజలకు అమ్మి ఆదాయాన్ని పెంచాలి పట్టణప్రజలకు నిస్సహాయ పథకాన్ని నిష్పక్షపాతంగా అమలు పరచాలి

"రిజర్వేషన్ కాస్త్రీ సుద్ధరికి కనీసం ఒక దాకిరేవును నిర్మించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి."

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd.- Vijayawada-2
Editor: Narla Venkateswararao

ఎగుమతుల పెంపుదలకు కృషి

హైదరాబాద్ సభలో మంత్రి శ్రీ వి. వి. రాజు ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 7— వి. డి. కి మార్కెట్లు అవసరాలు గురించి జాగ్రత్తగా అధ్యయనం చేసి, ఆ అవసరాలకు అనుగుణంగా వస్తువులను తయారు చేయాలని ఎగుమతులు అభివృద్ధికి ఇదొక్కటే మార్గమని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు అన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాల కన్నా సంఘాన్ని దేశాలకు ఎక్కువగా ఎగుమతులను అవకాశాలు కలవి రాజు పరిశీలించారు.

ఆంధ్ర ప్రదేశ్ ఎగుమతుల సంఘం సమావేశానికి వేదికయిన ఇక్కడి ప్రాంతీయ కార్యాలయం ఉన్నదని, దేశంలో సమర్థత కొనసాగించిందని శ్రీ వి. వి. రాజు పేర్కొన్నారు.

ఎగుమతులలో సమర్థత కొనసాగించడమని, మన ఉత్పత్తులు నాణ్యత, ధరలు తగిన విధంగా మార్చి ముందు చేస్తున్నాయని శ్రీ వి. వి. రాజు అన్నారు.

దిగుమతి కార్యక్రమం తెలిపే విషయమై ప్రస్తావించి ఇండియా పేదదేశమని, అందువల్ల కార్యాలలో పొదుపు చర్యలు అయినా చేయడం అవసరమని అయిన అన్నారు.

ప్రామాణిక పద్ధతులు, పాలించడం అన్నవాటిని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడం ప్రస్తుతం అవసరమని అయిన అన్నారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కె. గుప్తా ప్రసంగిస్తూ, ఆలోచించి దిశకు రాగల వాణిజ్యం ప్రస్తుతం మాంద్యస్థితిని ఎదుర్కొంటున్నదని తెలిపారు.

కరవుభత్యంపై ప్రభుత్వ నిర్ణయం: ఉద్యోగుల నిరసన

ఆందోళన కొనసాగింపుకు కార్యాచరణ మండలి నిర్ణయం

హైదరాబాద్, జనవరి 7— రాష్ట్రవ్యాప్త ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి కరువుభత్యం పెంచడం ఎగుమతి ప్రతిపాదించి చేసిన ప్రకటనపట్ల నిన్నరాత్రి అసంతృప్తి వెలిబుచ్చింది.

తమ కోర్కెను పూర్తి తీరడానికి మార్గం తరంలేని కారణంగా ఆందోళనను కొనసాగించాలని మండలి నిర్ణయించింది.

కాంగ్రెసు మహాసభల సందర్భంలో జనవరి 10 వ తేదీన ప్రదర్శన జరపాలని ఇంతకు పూర్వం మండలి నిశ్చయించింది.

తమతో చాలావు వెలోజాలుగా జనవరి రకం పరిష్కారం పాగిస్తూ వచ్చి, చివరకు ఏకపక్షంగా నిర్ణయాలను ప్రభుత్వం ప్రకటించడం దుర్నిర్ణయమని ఒక ప్రకటనలో మండలి పేర్కొన్నది.

నెల్లూరు, తెనాలిలో శ్రీ విజలింగప్పకు స్వాగతం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జనవరి 7— మద్రాసు నుంచి హైదరాబాద్ వెడుతున్న కాంగ్రెసు స్పెషల్ రైలు నిన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన సందర్భంలో కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ విజలింగప్పకు, శ్రీ కామరాజ్‌కు అఖండ స్వాగతం యిచ్చారు. దాదాపు మూడువేల మంది రైల్వే స్టేషన్ వద్ద వారికి స్వాగతం యిచ్చారు.

నెల్లూరు మునిసిపల్ చైర్మన్ శ్రీ అనం వెంకటరెడ్డి కాంగ్రెసు ప్రతినిధుల గౌరవార్థం టిఫిన్ చేశారు.

తెనాలిలో స్వాగతం

తెనాలి రైల్వే స్టేషన్ వద్ద రాత్రి మధ్య నిషేధాజ్ఞా మంత్రి శ్రీ వి. సత్యనారాయణ, కొనసాగుతున్న డి. ఇందిర మునిసిపల్ చైర్మన్ శ్రీ బండ వెంకయ్య పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మాదిరి కోటేశ్వరరావు ప్రభృతులు శ్రీ విజలింగప్పకు, శ్రీ కామరాజ్‌కు స్వాగతం యిచ్చినవారిలో వున్నారు.

విజయవాడలో "గొల్లభామ" చిత్ర ప్రదర్శన నిలుపుదల

సబ్ కలెక్టర్ ఉత్తరువు

విజయవాడ, జనవరి 7— పట్టణ యాదవ మహాసభ అధ్యక్షులు శ్రీ డి. వి. దాస నాయకశ్వాస యాదవ సంఘం ప్రతినిధివర్గం సబ్ కలెక్టర్‌ను కలుసుకొని ఈ విషయంపై ఒక మెమొరాండమును సమర్పించింది.

"గొల్లభామ" అను పదము వాడుటవల్ల యాదవులకు అవమానము. అవహేళన కలుగుతున్నదని, ఈ పేరుకు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువులు తారీచేసిందని వారు తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

సబ్ కలెక్టర్ కలుసుకొన్న ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు బాదినేని సత్యనారాయణ యాదవ సంఘం అధ్యక్షులు, టి. మల్లయ్య ("యువకుమార్") సంకీర్తన సంపాదకులు, పోలం వెంకటేశ్వరరావు (కార్యదర్శి), టి. మల్లారామయ్య (ఉపాధ్యక్షులు) మేనం శ్రీరాములు, కె. వి. కోటేశ్వరరావు, ఎల్. అప్పలస్వామి (పట్టణ కార్యదర్శి) ఎన్. గోపాలస్వామి, డాక్టర్ డి. ఎన్. ఆర్. స్వామి పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా కలెక్టరు

నెల్లూరు, జనవరి 7 — నెల్లూరు జిల్లా కలెక్టరుగా శ్రీ ఎన్. ఆర్. శంకరం వెడుతుంది కార్యకలాపాలు శ్రీ ఎన్. కె. మురళీధరరావు వద్దనుంచి స్వీకరించారు.

శ్రీ మురళీధరరావు హైదరాబాద్ బదిలీ అయిన సందర్భంలో జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖర్ రెడ్డి అల్పాహారవిందు చేశారు.

మదనపల్లి పట్టణ అర్బన్ కాలేజీలను జనవరి 17 వ తేదీన ప్రారంభించడానికి అధికారులు నిర్ణయించారు.

క్రీడాభిరామం

బాపట్లలో చెడుగుడు పోటీలు సమాప్తి

ఛాంపియన్‌గా శ్రీ ఎస్. హనుమంతరావు రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, జనవరి 7— గత పది రోజులుగా ఇక్కడ జరిగిన అఖిల భారత చెడుగుడు టోర్నమెంట్లో ఢిల్లీ వింకటేశ్ సుబ్బారావు మహారాష్ట్ర కొండబొట్టువారి వారెంపేట పట్టణ ఛాంపియన్ శ్రీ హనుమంతరావు పోటీలు ముగిసినవి.

టోర్నమెంటు కమిటి అధ్యక్షులు శ్రీ మూకేటి వెంకటరామకోటి ముఖ్యాతిథి తండ్రి కీర్తిశేషులు శ్రీ మూకేటి గురవయ్య స్మారకార్థం బహుకరించిన మహుడు అయిదు వందల రూపాయలు విజేత కలరోలింగ్ ట్రోఫీని ఎంపికలకు అందజేయడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని కళ్ళులు, కాలేజీలు, పాఠశాలలు, ప్రయివేటు సంస్థలకు చెందిన ఎవరయిన పోటీలలో పాల్గొనవచ్చు. వివరాలు శ్రీ జి. రామారావు కార్యదర్శి ఎస్. వి. వి. విద్యార్థి. 10/2 అరండల్ పేట గుంటూరు-2 చిరునామా నుంచి పొందవచ్చు. దరఖాస్తుల స్వీకరణ 12 వ తేదీతో ముగుస్తుంది. మరుసటి రోజు జరుగుతుంది.

తొప్పిపూడిలో ఆటల పోటీలు

తొప్పిపూడి, జనవరి 7— తూర్పుగోదావరి జిల్లా తొప్పిపూడిలో సంక్రాంతి సందర్భంగా 14 నుంచి 17 వ తేదీవరకు బ్యాడ్మింటన్, కబడ్డీ ఆటలలో శ్రీ రామారెడ్డి స్మారక పథకం ఆధ్వర్యం పోటీలను నిర్వహించనున్నారు.

ఎనిమిది మైళ్ళకుపైగా దూరం నుంచి వచ్చి పాల్గొనేవారికి భోజన, వసతిసదుపాయాలు ఉచితంగా కల్పిస్తారు. పెద్దల పనితోటి బహుమతుల ప్రదానం జరుగుతుంది

స్థానిక మునిసిపల్ అల్డర్మన్ శ్రీ కె. అప్పారావయ్య రన్నర్‌కు 15వ వార్డు మెంబర్ కొట్టిలు శ్రీ వి. పెద్దన్న శ్రీ రాధ్రు ఎత్తకొలు బహుకరించారు. బ్యాడ్మింటన్ ఆటలు అంగాంధ్రకు వ్యక్తిగతబహుమతులు శ్రీయుతులు పి. విల్సన్, ఎం. జె. జి. ల్వాదం బహుకరించారు. ఈ ఆటల పోటీలను శ్రీయుతులు పి. డి. సరంగోత్రి, పి. విల్సన్ స్పోర్ట్స్ గేమ్స్ కమిటి సరంగా నిర్వహించారు. శ్రీ ఎం. కామన్ దేవిడి పన్ ఎలిసెజరు వందన సమర్పణచేశారు శ్రీ విల్సన్ శ్రీదాకారులకు, ఆహూతులకు ఆల్పాహారవిందు చేశారు.

క్రీడాభిరామం

ఆంధ్రరాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

గుంటూరు, జనవరి 7— స్థానిక శ్రీవెంకటేశ్వర బాల్ బ్యాడ్మింటన్ క్లబ్బు ఆధ్వర్యాన శ్రీ మూకేటి గురవయ్య హైస్కూల్ గ్రౌండ్స్‌లో 15 నుంచి 21 వ తేదీ వరకు ఆంధ్రరాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయి.

టోర్నమెంటు కమిటి అధ్యక్షులు శ్రీ మూకేటి వెంకటరామకోటి ముఖ్యాతిథి తండ్రి కీర్తిశేషులు శ్రీ మూకేటి గురవయ్యస్మారకార్థం బహుకరించిన మహుడు అయిదు వందల రూపాయలు విజేత కలరోలింగ్ ట్రోఫీని ఎంపికలకు అందజేయడం జరుగుతుంది.

ఆడపడుచు అనివేళలా తోడునీడగా నిలవాలి!

40 వ రోజు

SUBHASHINI ART PICTURES

పూర్ణా

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్సు

ఆడపడుచు

స్క్రీన్‌ప్లే. యల్.వి.ప్రసాద్ | మాటలు ప్రత్యగాత్మ | నిర్మాత దర్శకుడు కె.హేమాంబరధరరావు

ఎప్పుడు వస్తాయో తెలియని, వర్షాలని గురించి అతను చింతించ నవసరం లేదు... కురదుకొంటే అతని దగ్గర కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్ పంపింగ్ సెట్ వుంది. అది అతనికి ఆశాభంగమును కలుగజేయదు.

కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్‌లు వీటికి ప్రసిద్ధి కెక్కినవి:

- సునాయాసంగా స్టార్ట్ అవడం
- పొడవకుండా పనిచేయుట
- వాడకపు ఖర్చు తక్కువ
- విడి భాగములు లభించుట
- దేశమంతటా డీలర్లు వుండడం
- అమ్మకం తరువాత సర్వీసు

అతని నమ్మకము...



రకం 1 ఎంజిన్ పంపుసెట్ (3 హార్స్‌పవర్)



ఎచి 1 ఎంజిన్ పంపుసెట్ (5 హార్స్‌పవర్)



1 ఎమ్ ఎంజిన్ పంపుసెట్ (10 హార్స్‌పవర్)

కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్ మాత్రమే రక్షా నమ్మకమును కలుగజేస్తుంది

Kirloskar

తయారు చేయువారు: కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీసు: ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా-3 (ఇండియా)

TOMS & DAY

KO: 6731 TEL

ఇతర వివరాలకు మీకు సమీపంలోవున్న మా అనుమతిపొందిన డీలరును సంప్రతించండి లేదా వ్రాయండి.

డిస్ట్రిబ్యూటర్లు: గుంటి అండ్ కం. ప్రై. లి., 123 మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-3.

డీలర్లు: 1. మెస్సర్స్ తెలంగాణా ప్రేడర్సు, జయప్రకాశ్ నారాయణ్ రోడ్డు, వరంగల్ — స్టేషన్‌రోడ్, ఖమ్మం — గాంధి రోడ్డు, కరీంనగర్. 2. మెస్సర్స్ రాగార్జున ట్రేడర్స్, సుభాష్ రోడ్డు, నల్లగొండ. 3. ది హైదరాబాద్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, 2-2-123, న్యూ బస్ స్టాండు రోడ్డు, మహబూబ్ నగర్-125. మహాత్మా గాంధి రోడ్డు, సికింద్రాబాద్. 4. మెస్సర్స్ కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్. 5. మెస్సర్స్ విజయమాబాద్ ఇండస్ట్రియల్ ఏజెన్సీస్, 7-4-394, దేవిరోడ్డు, విజయవాడ్. 6. మెస్సర్స్ సాగర్ ఏజెన్సీస్, నిర్మల్ జిల్లా, ఆదిలాబాద్.

డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బ్రదర్స్ లి., 333/243, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-3.

డీలర్లు: (1) శ్రీ జనుము హరనాథ్ ఇంజినీరింగ్ కం., దాబాగార్డెన్స్, విజయనగరం-1. బ్రాంచి: శ్రీకాకుళం — మెయిన్ రోడ్డు, రాజమండ్రి — పాత మునిసిపల్ ఆఫీసు రోడ్, విజయవాడ-1 — మునిసిపల్ బిల్డింగ్స్, కర్నూలు. (2) శ్రీ దత్తాత్రేయ ఇంజినీరింగ్ కం., మెయిన్‌రోడ్, కాకినాడ-1. (3) వీరభద్ర బ్రదర్స్ పొన్నూరి, బనివిరెడ్డిపేట, నిడదవోలు, పశ్చిమగోదావరి జిల్లా. (4) కవ ఇంజినీరింగ్ కం., స్టేషన్‌రోడ్, గుంటూరు-1 బ్రాంచి పరసాలరావుపేట జిల్లా గుంటూరు. (5) రెడ్డి అండ్ కం. 1) రైల్వే స్టేషన్ రోడ్డు, కాదపత్రి, జిల్లా, అనంతపురం. 2) సుభాష్ రోడ్, అనంతపురం. (6) ఆంధ్రప్రదేశ్ కంపెనీ, దుర్గాభవన్, రాష్ట్ర ఎంపోర్టు, సికింద్రాబాద్-3. (7) అర్వీ & కంపెనీ, హెచ్. పి. 3, కస్తూరి రంగ అయ్యంగార్ రోడ్డు, మద్రాసు-18. బ్రాంచి: 22118, కాన్వెంటెట్ స్ట్రీట్, మిట్టూరు, కర్నూలు.